# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :86 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శనివారం 25-05-2024 | పేజీలు:4 వెల: 2.00


## ఆధారాలు లేకుండా మాట్లాడటంలో రాహుల్ గాంధీ ఆరితేరారు

న్యూఢిల్లీ,: బీజేపీ క్రోనీ క్యాపిటలిజంలో మునిగితేలుతోందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన ఆరోపణపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ స్పందించారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు రాహుల్ గాంధీ తీవ్ర వామపక్ష వాదాన్ని అందిపుచ్చుకున్నారని అన్నారు. ఇది రెచ్చగొట్టేలా కనిపిస్తుంది..వెంటనే ఆవేశం పెంచుతుంది..రాజకీయ ప్రచారానికి ఆకట్టుకునేలా ఉంటుందని కానీ క్రోనీ క్యాపిటలిజం గురించి ఎవరు మాట్లాడుతున్నారనేది ముఖ్యమని నిర్మల సీతారామన్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఈ పదాన్ని వాడటం విడ్డూరమని ఆమె పేర్కొన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల హయాంలో క్రోనీ క్యాపిటలిజం ఉందని అన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రభుత్వాలకు ఇది హాల్‌మార్క్ అని అన్నారు. ఆధారాలు లేకుండా మాట్లాడటంలో రాహుల్ గాంధీ నిపుణులను ఎద్దేవా చేశారు. బీజేపీగా ప్రత్యక్ష వరుస మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం కొలువుతీరుతుందని నిర్మల సీతారామన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు అంశాలపై ముచ్చటించారు.

# కాంగ్రెస్ అభ్యర్థివన్నీ లంగ పనులే..



నల్లగొండ : మోసపోతే గోస పడుతాం అని చెప్పారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో( విచక్షణతో ఓటెయ్యాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నకిరేకల్‌లో గ్రాడ్యుయేట్ ఓటర్ల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన ప్రసంగించారు. సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేశాడు. ధాన్యం బోనస్ విషయంలో కూడా మాట తప్పింది.సన్న వొడ్లకు మాత్రమే బోనస్ అంటూ బోగస్ మాటలు మాట్లాడుతున్నాడని సీఎంపై మండిపడ్డారు. ఆరు గ్యారంటీలతో అభూతకల్పనలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇన్ని అబద్ధాలు ఆడుతున్న కాంగ్రెస్‌కు ఓటుతో సరైన బుద్ధి చెప్పాలన్నారు. అలాగే విద్యుత్ కూడా సరిగా ఇవ్వడం లేదని సమాచారం. ఓట్లప్పుడు మాత్రమే రైతుబంధు ఇస్తోంది, మహిళలకు రూ.2,500 ఇస్తా అని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్, ప్రియాంక గాంధీలు కూడా నిర్లజ్జగా అబద్ధాలు ఆడుతున్నారు.

ఓట్లు వేస్తూ పూటకో మాట..

దేవుళ్ల మీద ఓట్లు వేస్తూ రేవంత్ రెడ్డి పూటకో అబద్ధం అడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఉద్యోగాలు ఇచ్చిన అని అబద్ధాలు అడుతున్నాడు. 30 వేల ఉద్యోగాలు రిక్రూట్‌మెంట్ చేస్తే వాటికి కాగితాలు పంచుతూ సీఎం అబద్ధాలు అడుతున్నాడని కేసీఆర్. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి విద్యావంతుడు అతనికి ఓటేస్తే ప్రభుత్వంపై కొట్లాడుతాడని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.ఇక కాంగ్రెస్ అభ్యర్థి పచ్చి బ్లాక్ మెయిలర్. అతను అబద్ధాలు ఆడే వ్యక్తి. 56 క్రిమినల్ కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. అమ్మాయిలు పెట్టిన కేసులే పది దాకా ఉన్నాయి. అతను చేసేవి అన్నీ లంగ పనులేనని ఘాటు ఉద్ధృతి. అతన్ని చట్టసభల్లోకి రానివ్వకుండా బుద్ధి చెప్పాలన్నారు. జీవో 46 ని రద్దు చేసేందుకు మా ప్రభుత్వంలో అన్నీ సిద్ధం చేశాం. దురదృష్టవశాత్తు ఇప్పటికే ఎన్నికల కోడ్ వచ్చింది. ప్రాసెస్ అంతా నిలిచిపోయింది. ఇప్పుడు ఆ జీవోను రద్దు చేసేంత వరకు పోరాటం జరిగింది.

నకిలీ వార్తలు ప్రచారం చేస్తున్న సీఎంను ఎందుకు జైల్లో పెట్టారు..?

హైదరాబాద్ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నిజాలను బట్టబయలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలపై కేసులు పెడుతున్నారు.. కానీ అధికార పార్టీ నాయకులే తప్పుడు ప్రచారం చేస్తే వారిపై ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు.నా బంధువుకు రూ. 10 వేల కోట్ల కోవిడ్ కాంట్రాక్ట్ వచ్చింద ని సీఎం ఏర్పాటు. సచివాలయం కింద నిజాం నగలు తవ్వుకున్నట్లు నకిలీ కథ అల్లారు. కేంద్ర హోం మంత్రి నకిలీ వీడియోను రేవంత్ రెడ్డి ప్రచారం చేశారు. ఓయూకు చెందిన నకిలీ సర్క్యులర్‌ను సీఎం పోస్టు చేశారు. మరి నకిలీ వార్తలు ప్రచారం చేస్తున్న వ్యక్తిని జైల్లో ఎందుకు పెట్టరు అని కేటీఆర్ రాష్ట్ర పోలీసు యంత్రాంగాన్ని సూటిగా ప్రశ్నించారు.

# ఎంపీ పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదు

న్యూఢిల్లీ,లోక్‌సభ ఎన్నికల వేళ ఢిల్లీలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ (రాజ్యసభ ఎంపీ) స్వాతి మలివాల్ (స్వాతి మలివాల్) పై దాడి వ్యవహారం దేశ రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఈ నెల 13వ తేదీన సీఎం నివాసంలో కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ తనపై దాడి చేశాడని స్వాతి మలివాల్ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ కేసులో బిభవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే, ఈ వ్యవహారంతో రాజ్యసభ పదవిని వదులుకోవాలంటూ స్వాతిపై ఒత్తిడి పెరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా ఓ లాయర్ కోసం స్వాతిని రాజీనామా చేయాల్సిందిగా ఆప్ నేతలు ఒత్తిడి తెస్తున్నారంటూ జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ వార్తలపై తాజాగా స్వాతి మలివాల్ స్పందించారు. తాను ఎంపీ పదవికి రాజీనామా చేస్తే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.గురువారం మీడియాతో మాట్లాడిన స్వాతి.. 'ఎంపీ సీటు కావాలంటే నన్ను అడిగి ఉండాల్సింది. కావాలంటే నా ప్రాణాలైనా ఇచ్చేసేదాన్ని. ఎంపీ సీటు చాలా చిన్న విషయం. నేను ఏ రోజూ పదవుల కోసం ఆశపడలేదు. పార్టీ కోరితే రాజ్యసభకు సంతోషంగా రాజీనామా చేసేదాన్ని. ఇప్పుడు రాజీనామా చేయను. వారు నా క్యారెక్టర్‌ను కించపరిచారు. బీజేపీ ఏజెంట్‌గా ముద్రవేశారు. నేను ఇప్పుడు ఎంపీ పదవి నుంచి తప్పుకోను మరింత కష్టపడి పనిచేస్తా' అని



స్వాతి తేల్చి చెప్పింది.'2006లో నేను ఎవరికీ తెలియనప్పుడు ఈ వ్యక్తులతో కలిసి పనిచేశాను. ఇంజినీరింగ్ జాబ్ వదులుకుని మరీ వీళ్లతో చేరాను. అప్పట్లో ముగ్గురం మాత్రమే ఉండేవాళ్లం. అప్పటి నుంచి ఎలాంటి ఉద్యోగాలు ఆశించకుండా పనిచేశా. క్షేత్రస్థాయిలో కూడా పని చేశా. ఇన్నేళ్లలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఏ పదవీ లేకపోయినా నేను పని చేయగలను. ఇప్పుడు నేను రాజీనామా చేయను' అని స్వాతి స్పష్టం చేశారు.

# బంగ్లాదేశ్ ఎంపి హనీట్రాప్... కోల్ కతా తీసుకొచ్చి దారుణ హత్య



బెంగాల్ :బంగ్లాదేశ్ ఎంపీ అన్వరుల్ అజీమ్ అనార్ హత్య కేసులో హనీ ట్రాప్ ఉదంతం వెలుగులోకి వచ్చింది. పశ్చిమ బెంగాల్ సీఐడీ అధికారి ఈ వివరాలను వెల్లడించారు. బంగ్లాదేశ్ ఎంపీ హనీ ట్రాప్‌లో చిక్కుకున్నట్లు తెలుస్తోందని పోలీసు అధికారి తెలిపారు. ఓ మహిళ అతడిని తన వలలో బంధించిందని విచారణలో తేలింది.కోల్ కతాలో అతను ఉంటున్న న్యూ టౌన్ ఫ్లాట్‌కి వెళ్లాలని ఈ మహిళ కోరింది. ఈ మహిళ ఎంపీ స్నేహితుడికి కూడా తెలిసు వారికి సన్నిహితురాలు. అక్కడికి ఎంపీ చేరుకోగానే అతడిని గొంతుకోసి హత్య చేశారు. మృతదేహాన్ని ముక్కలుగా నరికారు. ఎముకలు ,మాంసం వేరు చేశారు. శరీర భాగాలను కోల్ కతాలోని పలు ప్రాంతాలో విసిరివేశారు.. ఈ హత్య కసితో చేసినట్లు నిర్ధారించారు.ఇక ఈ కేసులో కిలాడీ లేడీని ఢాకా మెట్రోపాలిటన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ యువతి ఈ హత్యకు కీలకంగా వ్యవహరించినట్లు సీఐడీ అధికారులు తెలిపారు. బంగ్లాదేశ్ ఎంపీ అన్వరుల్ అజీమ్ హత్యకేసులో ప్రధాన సూత్రధారి అఖ్తరు జ్జమాన్‌కు ప్రియురాలు శిలాస్తీ రెహమాన్‌గా గుర్తించారు. ఎంపీ అన్వరుల్ హత్యకు ఆమెను 'హనీట్రాప్'గా వినియోగించినట్లు దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. తొలుత ఆమెతో ఫోన్ ద్వారా మాట్లాడించి.. ఆ తర్వాత ఫ్లాట్‌కు ఎంపీని పిలిపించారు. అనంతరం ముందుగా వేసిన పథకం ప్రకారం నిందితులు ఎంపీ అన్వరుల్‌పై దాడి చేసి హతమార్చినట్లు పోలీసులు అంటున్నారు. ఇప్పటి వరకు ఈ కేసులో హనీట్రాప్ లేడీతో సహ అయిదుగుర్ని ఆరెస్ట్ చేశారు..ఎంపీ హత్యకేసు విచారణలో బంగ్లాదేశ్‌తో పాటు రాష్ట్ర పోలీసుల సీఐడీ కూడా రంగంలోకి దిగింది. రెండు వైపులా దర్యాప్తు అధికారులు మిస్టరీపై విచారణ ముమ్మరం చేశారు. అధికారిక వర్గాలు అందించిన సమాచారం ప్రకారం.. ఎంపీ హత్య తర్వాత శరీర భాగాలను ఎక్కడ పడవేశారో శిలాస్తీ రెహమాన్‌కు తెలుసని సీఐడీ ప్రాథమికంగా అంచనా వేసింది. న్యూటౌన్ ఫ్లాట్‌లో హత్యకు గురైన బంగ్లా ఎంపీ కేసులో జిహాద్ హౌలాదర్ అనే ప్రొఫెషనల్ కిల్లర్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. ఈ వ్యక్తి బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చి ముంబైలో ఉంటున్నాడు.పోలీసు వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రధాన సూత్రదారి అక్తరు జ్జమాన్‌ను రెండు నెలల క్రితమే జిదాన్ ముంబై నుంచి కోల్‌కతాకు తీసుకొచ్చినట్లు సమాచారం . అరెస్టయిన జిహాద్ హవ్లాదార్ పోలీసుల విచారణలో ఆ విషయాన్ని అంగీకరించాడు. జిహాద్ పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం అక్తరు జ్జమాన్ ఆదేశాల మేరకు అతను, మరో నలుగురు బంగ్లాదేశీయులతో కలిసి న్యూటౌన్ ఫ్లాట్‌లో ఎంపీని హత్య చేసినట్లు తెలిపాడు. ఈ కేసులో అఖ్తరుజ్జమాన్‌కు ప్రియురాలు శిలాస్తీ రెహమాన్ నోరు విప్పితే మరిన్ని విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.

హత్యకు 5 కోట్ల కాంట్రాక్ట్

బంగ్లాదేశ్ ఎంపీ హత్యకు సుమారు రూ.5 కోట్ల కాంట్రాక్టు ఇచ్చినట్లు అధికారి తెలిపారు. బంగ్లాదేశ్ ఎంపీ చివరిసారిగా కోల్‌కతాలోని న్యూ టౌన్ ప్రాంతంలోని ఫ్లాట్‌కి వెళ్లినట్లు ఆయన చెప్పారు. ఆయన హోనర్ ఈ ఫ్లాట్‌ను ఎంపీ స్నేహితుడికి అద్దెకు ఇచ్చారు. ఈ ఫ్లాట్ యజమాని ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్నాడు.

మే 12న కోల్‌కతాకు రాక

మూడుసార్లు బంగ్లాదేశ్ ఎంపీగా ఎన్నికైన అన్వరుల్ కోసం మే 12న కోల్‌కతా చేరుకున్నారు. కోల్‌కతా చేరుకున్న తర్వాత ఉత్తర కోల్‌కతాలోని బారానగర్‌లోని తన కుటుంబ స్నేహితుడు గోపాల్ విశ్వాస్ ఇంట్లో బస చేశారు. మే 13వ తేదీన అన్వరుల్ అన్వర్ బిస్వాస్ ఇంటి నుంచి వైద్యుడిని కలవడానికి బయలుదేరాడు. అతను మే 17 నుండి కాంటాక్ట్‌లో లేడు. దీని తర్వాత, గోపాల్ బిశ్వాస్ అతనిపై (ఎంపీ) మిస్సింగ్ ఫిర్యాదు చేశారు.

# టిమ్స్ ఆస్పత్రులపై విమర్శలా..14 అంతస్థులు కడితే తప్పేంటి

హైదరాబాద్,మే24: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విషంచిమ్మడం బాధాకరం అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జనాభా అవసరాలకు అనుగుణంగా, అత్యాధునిక, నాణ్యమైన వైద్యాన్ని పేద ప్రజలకు అందించేందుకు కేసీఆర్ ఆలోచనతో హైదరాబాద్ నలువైపులా టిమ్స్ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని నాటి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా వేగంగా అడుగులు వేసిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. కానీ 5 నెలలుగా ఆ నిర్మాణాలను, పనుల పర్యవేక్షణను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, లేనిపోని ఆరోపణలు చేస్తున్నది. ఆస్పత్రులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఆలోచన పక్కనపెట్టి రాజకీయాలు చేస్తున్నది. టిమ్స్ ఆసుపత్రుల పట్ల కనీస అవగాహన కూడా లేకుండా ఆర్ అండ్ బీ శాఖ మంత్రి మాట్లాడటం దురదృష్టకరమన్నారు. టిమ్స్ ఎల్బీనగర్ ఆస్పత్రి నిర్మాణం జి ప్లస్ 14 అంతస్తులు మాత్రమే అయితే 27 అంతస్తులు అని మాట్లాడడం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కువ అంతస్తులు ఉంటే పేషెంట్లు ఇబ్బంది పడతారని మొసలి కన్నీరు కార్చుతున్న మంత్రికి, ఏప్రిల్ 5, 2022న జైపూర్‌లో నాటి రాజస్థాన్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ నిర్మిస్తున్న 24 అంతస్తుల ఆస్పత్రి ఎందుకు



కనిపించడం లేదు. ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో నిర్మిస్తున్న 22 అంతస్తుల ఆసుపత్రి ఎందుకు కనిపించడం లేదు.? నిజంగా పేద ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే, త్వరితగతిన టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు పెంచాలి. అంతేగానీ చవకబారు వ్యాఖ్యలు చేసి స్థాయిని మరింత తగ్గించుకోవద్దని సూచిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు : వై.సతీష్ రెడ్డి



హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై అక్రమ కేసులు(అక్రమ కేసులు) పెట్టడమే ఎజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రశ్నించిన వారిని లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు బనాయిస్తున్నారు. అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై. సతీష్ రెడ్డి(వై.సతీష్ రెడ్డి) అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి నేటి వరకు ఈ పరంపర కొనసాగిస్తున్నట్లు తెలిపారు.అధికారంలోకి వచ్చి డిసెంబర్ 4న హుజురాబాద్‌లో రావుల భరత్ రెడ్డి అనే బీఆర్ఎస్ కార్యకర్తపై కేసు పెట్టారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై లాఠీచార్జికి నిరసనగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకు అతనిపై ఓ పోలీసు ఫిర్యాదు చేస్తే కేసు పెట్టారు. అలాగే.. డిసెంబర్‌లో పంటలు ఎండిపోతున్నాయి. కాలువల్లో నీళ్లు రావడం లేదని ప్రశ్నించినందుకు తుంగతుర్తికి చెందిన సురేష్ యాదవ్ పై డిసెంబర్ 20న దాడి చేసి విచక్షణారహితంగా కొట్టి, అట్రాసిటీ కేసు పెట్టారు.ప్రభుత్వాన్ని విమర్శించాడని కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం పచ్చునూర్ కు చెందిన పిట్టల శ్రవణ్ పై సైబర్ క్రైమ్ పోలీసులు మార్చి 5న కేసు పెట్టారు. మార్చి 15న పంటలు ఎండుతున్నాయని పంటల వీడియో తీసి రైతులతో మాట్లాడి సోషల్ మీడియాలో పెట్టిన ధర్మపురికి చెందిన సల్వాజీ మాధవరావుపై దాడి చేశారు. పైగా అతనిపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి జైలుకు పంపించారని గుర్తు చేశారు.ఓయూలో నీరు, కరెంటు కొరత ఉందంటూ సెలవులకు హాస్టల్ వార్డెన్ ఇచ్చిన సర్క్యులర్‌ను సోషల్ మీడియాలో పెట్టినందుకు మే 1వ తేదీన బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ క్రిషాంక్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాగేందర్ పై కేసు పెట్టారు. జైలుకు పంపించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన సోషల్ మీడియాలో ఫేక్ సర్క్యులర్ ని పోస్ట్ చేశారు. అయినా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని. కొణతం దిలీప్, హరీష్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. ఇలా అనేక మందిపై కేసులు పెట్టారని.రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆనవాళ్లు లేకుండా చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి ఆ ప్రయత్నాల్లో భాగంగానే అన్నీ సమాచారం. కేసులకు భయపడి ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపడం ఆపేస్తారని రేవంత్ రెడ్డి కోరుతున్నారు. కానీ, మేమంతా కేసీఆర్ గారు తయారు చేసిన సైనికులం, ఉద్యమం చేసి లాఠీ దెబ్బలు తిని, తూటాలకు ఎదురెల్లినోళ్లం. ఇలాంటి పిట్ట బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఎవరికి అధికారం శాశ్వతం కాదు అని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

### పాలుతాగుతున్న పోచ్చమ్మ తల్లి

హైదరాబాద్, నగర శివారులోని శేరిలింగంపల్లిలో అద్భుతం చోటు చేసుకుంది. భక్తులు ప్రసాదంగా సమర్పించిన పాలను అమ్మవారు తాగుతున్నారన్న ప్రచారంతో భక్తులు పోటెత్తారు. అదరుదైన, అద్భుతమైన ఘట్టాన్ని చూసి భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. అమ్మవారి నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగిపోతుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పోచమ్మతల్లి దేవత భక్తులు సమర్పించిన పాలు తాగుతున్నదని జరుగుతన్న ప్రచారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మదీనాగూడాలో చోటుచేసుకుంది. మదీనాగూడా గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయం ఉంది. స్వయంభువుగా వెలసిన పోచమ్మతల్లి అమ్మవారికి ఇక్కడి స్థానికులు నిత్యపూజలు చేస్తారు. అయితే గత మూడు రోజులుగా అమ్మవారు భక్తులు సమర్పించిన పాలు తాగుతున్నట్లు ఆలయ పూజారి నవీన్ కుమార్ తెలిపారు. ఇదే విషయం ఆలయ కమిటీ వారికి తెలుపగా శుక్రవారం ఉదయం వారు

# కేసులకు బెదిరేది లేదు..

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా నమోదు చేస్తున్న కేసులకు బెదిరేది లేదు అని సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ కొణతం దిలీప్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. నకిలీ వార్తల వెనుకాల ఉన్న వారి భరతం పట్టుడు ఖాయమని హెచ్చరించారు. నిన్న, నేడు, రేపు తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసమే పనిచేస్తాను అని మరోసారి గుర్తుచేస్తున్నాన'ని దిలీప్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆర్టీసీ లోగో వివాదంపై కొణతం దిలీప్ ఎక్స్ వేదికగా వివరణ ఇచ్చారు.రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో నిన్న తెలంగాణ ప్రభుత్వం నామీద ఒక తప్పుడు కేసు పెట్టిన విషయం మీకు ఈపాటికే తెలిసిపోతుంది. ఆ కేసు పూర్వాపరాలు మీకు తెలిసి ఉండాలని ఈ నాలుగు మాటలు రాస్తున్నాను.గత కొన్ని రోజులుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంతకు ముందున్న కేసీఆర్ ప్రభుత్వం ఆనవాలు తుడిచేస్తామంటూ వివిధ సంస్థల పేర్లు మార్చే పనికిమాలిన పని ఒకటి పెట్టుకుంది. దీన్లో భాగంగానే టీఎస్ఆర్టీసీ సంస్థ పేరును టీజీఎస్ ఆర్టీసీగా మార్చింది. రెండు రోజుల క్రితం రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారిక వాట్సాప్ గ్రూపులో ఆర్టీసీ కొత్త లోగో అంటూ ఒక ఇమేజ్ పంపారు. దాన్ని మే 22వ తారీకు నాడు అనేక మీడియా సంస్థలు ప్రచురించాయి. మీడియా గ్రూపుల్లో ఉన్న జర్నలిస్టు మిత్రుల నుండి కూడా ఈ విషయం రూఢి చేసుకున్నాను. ఆ లోగోలో ఇదివరకు పాత ఆర్టీసీ లోగోలో ఉన్న చార్మినార్, కాకతీయ తోరణం లేకపోవడం గురించి విమర్శిస్తూ నేను సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాను.ఒకరోజు తరువాత ఆర్టీసీ నన్ను సంప్రదించి వారు ఇంకా కొత్త లోగో ఖరారు చేయలేదు అని వివరణ ఇచ్చారు. అప్పుడు నేను నా సోషల్ మీడియా పోస్టులను తొలగించాను. కానీ నిన్న సాయంత్రానికి రేవంత్ సర్కార్ నా మీద, మిత్రుడు హరీష్ రెడ్డి మీద ఒక తప్పుడు కేసు పెట్టింది. మేమే ఆర్టీసీ నకిలీ లోగోను తయారు చేశాం అని మా మీద నిస్సిగ్గుగా ఒక ఆరోపణ చేసి, వివిధ సెక్షన్ల మీద మా మీద కేసులు పెట్టింది. ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్టు అసలు ఈ లోగోను రిలీజ్ చేసింది వారే. ఇప్పుడు అది బ్యాక్ ఫైర్ అయ్యేసరికి మాలాంటి వాళ్ల మీద



కేసులు పెడుతున్నారు. గమ్మత్తేమిటంటే మొన్న ఈ లోగోను అనేక మీడియా సంస్థలు ప్రచురిస్తే, వారెవరి మీదా కేసులు లేవు. ఇలా ప్రచురించిన మీడియా సంస్థల్లో ముందు వరుసలో కాంగ్రెస్ అనుకూల మీడియా సంస్థలు ఎన్‌టీవీ, వీ6, బిగ్ టీవీ ఉన్నాయి. కానీ ఎన్టీవీ తమ సోషల్ మీడియాలో షేర్ చేసిన లోగోను నేను షేర్ చేస్తే నా మీద మాత్రం అక్రమ కేసులు పెట్టారు!తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి సుమారు పదేళ్లు రాష్ట్ర డిజిటల్ మీడియా డైరెక్టర్‌గా నిబద్ధతతో పనిచేశాను. ఫేక్ న్యూస్ వ్యాప్తిని నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వంలో ఒక ఫ్యాక్ట్ చెక్ యూనిట్‌ను నెలకొల్పి వేలాది ఫేక్ న్యూస్‌కు అడ్డుకట్ట వేశాను. అలాంటి నా మీదనే ఇంత అన్యాయంగా, ఒక తప్పుడు కేసు పెట్టారంటే "ప్రజా పాలన" ముసుగులో గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ పాలన ఎట్లా సాగుతుందో మీ ఊహకే వదిలేస్తున్నా. ఇలాంటి కేసులు ఎన్నిపెట్టినా బెదిరేది లేదు. న్యాయస్థానాల మీద నాకు పూర్తి నమ్మకం ఉన్నది. దీనివెనుక ఉన్న అసలు దోషులెవరో వారి భరతం పట్టడం ఖాయం. నిన్న, నేడు, రేపు తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసమే పనిచేస్తాను అని మరోసారి గుర్తుచేస్తున్నాను


**సంపాదకీయం**

**శనివారం 25-05-2024**

# రాజ్యాంగ వ్యవస్థల విధ్వంసంపై చర్చించాలి !

దేశంలో రాజ్యాంగ వ్యవస్థల విధ్వంసం అన్న అంశం ఇప్పుడు చర్చగా మారింది. పార్లమెంటు ఎన్నికల్లో ఇప్పుడు ఇవే ప్రధానంగా చర్చకు వచ్చాయి. ఎన్నికలు ముగింపు దశకు చేరుకుంటున్న వేళ పార్టీలకు అతీతంగా అంతా వీటిపై చర్చించాలి. ఎక్కల లోపాలు జరిగాయో గుర్తించాలి. అంతే తప్ప ఎవరికి వారు తాము సచ్చీలురమని చెప్పుకోవడానికి లేదు. అయితే దీనికి అంతా ప్రధాని మోడీ కారణమంటూ..ఆయన వైపే వేలెత్తి చూపుతున్నారు. ఎందుకంటే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ నేతగా ఆయన ప్రధాని హోదాలో ఉన్నారు కనుక విమర్శలు చేయడంలో తప్పులేదు. నిజానికి రాజ్యాంగ వ్యవస్థలను విధ్వంసం చేయడంలో అందరూ ఆరితేరారు. కాంగ్రెస్ ఈ విషయంలో ముందుంటుంది. వారే రాజ్యాంగాన్ని తుంగలో తోక్కడం నేర్పారు. కమ్యూనిస్టులు తమ ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో అమలు చేశారు. ఇప్పుడు వీలుకాదు కనుక ఎదుటివారిపై ఏడుస్తున్నారు. ఇక రాజ్యాంగ వ్యవస్థలను తుంగలో తొక్కడంలో అందరూ అందరే. అందులో అందరూ ఆరితేరారు. కేంద్రంలో మోడీ ఎంతగా ముందున్నారో.. రాష్ట్రాల్లో వివిధ పార్టీల సిఎంలు కూడా అదే పనిలో ఉన్నారు. ఎవరూ ఎవరికీ తీసిపోవడం లేదు. ఈ విషయంలో నిజంగానే చర్చ జరగాలి. అధికారం అనుభవించడానికే అన్న తీరుగా పాలకులు పాలన సాగిస్తున్నారు. ఓట్లు వేయాలి కనక ప్రజలకు తాయిలాలతో సరిపుచ్చుతున్నారు. ఇప్పుడు తాజాగా మోడీపై రాజ్యాంగం రద్దు, మార్చడం వంటి విమర్శలు రావడానికి కారణం లేకపోలేదు. నిజానికి రాజ్యాంగాన్ని అవసరమైన మేరకు మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది. అయితే గత పదేళ్లుగా అధికారంలో ఉన్నది మోడీ కనుక ఆయన చర్యలను ఆక్షేపిస్తూ ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ చేస్తున్నారు. ఎన్నికల్లో ఇదే ప్రధాన అంశంగా చేసుకుని కాంగ్రెస్ తదితర పార్టీలు ప్రచారం చేపట్టాయి. నిజానికి అధికారంలో ఉన్నవారు తమ చేస్తున్న పనులను సమర్థించుకోవడం అలవాటు చేసుకున్నారు. ఇకపోతే బిజెపిని విమర్శించే క్రమంలో ప్రతిదానికీ స్వాతంత్ర్య ఉద్యమం గురించి మాట్లాడడం విపక్షాలకు అలవాటు అయ్యింది. తామంతా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నామని చెప్పడం కాంగ్రెస్ అలవాటు చేసుకుంది. ఇప్పటికీ ఆనాటి ఉద్యమకారులు లేరు. అయినంత మాత్రాన మిగతావారిని మీరు ఉద్యమంలో పాల్గొన్నారా అన్న హేళన చేయడం కాంగ్రెస్, కమ్యూనిస్టులకు బాగా అలవాటు అయ్యింది. కేంద్రం తీసుకుంటున్న ప్రతి చర్యను భారత స్వాతంత్ర్య పోరాట యోధులను అవమానించి నట్టేనని చేస్తున్న విమర్శలకు అర్థం లేదు. నిజానికి ఒకరంటే ఒకరికి పడదు. అధికారంలో ఉన్నవారు తమకు అనుకూలంగా ఉండేలా ప్రారంభో త్సవాలు, శంకుస్థాపనలు చేస్తుంటారు. ఇందుకు కాంగ్రెస్, లెఫ్ట్ పాలిత రాష్ట్రాల సిఎంలు కావచ్చు.. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడున్న ప్రధానులు కూడా మినహాయింపు కాదు. అనేక విషయాల్లో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారు. ఇప్పుడు విమర్శలు చేస్తున్న వారు తాము అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇలాగే వ్యవహరించారు. ఆనాడు వారు సచ్చీలురుగా ఉండివుంటే ఇలా జరిగేది కాదు. సంప్రదాయాలు కొనసాగేవి. ఇదిలావుంటే మోడీ అధికారం లోకి వచ్చిన తరవాత ఈ పదేదేళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేసే సంకల్పం లోపించింది. అవినీతి మరక అంటకుండా మోదీ దేశాన్ని పాలించారన్న ప్రకటనలు తప్ప ప్రలకు పెద్దగా ఉపయోగ పడిందేమీ లేదు. అయితే కాంగ్రెస్ తరహా రాజకీయాలకు పెద్ద ఎత్తున తెరతీసారు. తన వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకునేలా చేసుకుంటున్నారు. ప్రతిదీ భూతద్దంలో చూపి బ్రహ్మాండంగా చేశామని అంటున్నారు. అలా అయితే కర్నాటకలో ప్రజలు తిరస్కరించేవారుకాదు. ఎన్ని విధాలుగా చెప్పుకున్నా పాలనలో మాత్రం అంతగా దూసుకుని పోవడం లేదు. నోట్లరద్దు, జిఎస్టీతో ప్రజలకున్న ఆశలు అడియాశలయ్యాయి. ప్రధానంగా ధరల పెరుగుదల విషయంలో పట్టింపు లేకుండా పోయాయి. ఆహార ధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా వాటికి ధరలు దక్కడం లేదు. గోదాముల్లో ధాన్యం మగ్గుతున్నా బయటకు రావడం లేదు. అలాగే దిగుమతులు కూడా తగ్గడం లేదు. కాంగ్రెస్ తరహా రాజకీయాలు చేస్తున్నారే తప్ప ఆదర్శ రాజకీయాలకు పెట్టింది పేరయిన బిజెపి ఇప్పుడా ముసుగు నుంచి బయటపడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్ఠ మసకబారినా, ప్రధానంగా బిజెపికి రాజకీయాలకు చెరగని మచ్చని తెచ్చి పెట్టాయి. పాలన ఎలా ఉన్నా అవినీతి రహితంగా సాగుతుందన్న పేరు ప్రచారం చేసుకోవడం మినహా ఇతర విషయాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. అవినీతి లేకున్నా అక్రమ రాజకీయాలు సాగుతూనే ఉన్నాయి. అమిత్‌షా, మోడీ ద్వయం రాష్ట్రాల్లో చిచ్చు పెట్టి సఫలం అయ్యారు. కాంగ్రెస్ విముక్త భారత్ లక్ష్యంగా చేస్తున్న రాజకీయాలు ఒక్కోసారి వెగటుగా ఉంటున్నాయి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఇవే విషయాలు ప్రధానంగా చర్చకు దారితీసాయి. పరస్పర విమర్శలు తప్ప చేసిన పనుల గురించి చెప్పుకునే ధైర్యం బిజెపి, కాంగ్రెస్ నేతలకు లేకుండా పోయింది. మిగతా పార్టీలకు, భారతీయ జనతా పార్టీకి చెందిన మోదీ, అమిత్ షాలకు కూడా తేడా లేదని ప్రజలు గుర్తించారు. ఈ క్రమంలోనే తప్పటడుగులు వేస్తున్నారు. దేశమంతటా అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతాపార్టీ పతాకం రెపరెపలాడాలన్నది ఈ ఇరువురి నాయకుల కోరిక! ఈ కారణంగానే ఇప్పుడు దక్షిణాదిపై దృష్టిపెట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీతి వాక్యాలు వల్లె వేస్తోంది గానీ దేశ రాజకీయాలు ఇవ్వాళ ఇంతలా భ్రష్టుపట్టిపోవడానికి ఆ పార్టీనే ప్రధాన కారణం. గతంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కూడా అనేక అడ్డదారులు తొక్కింది. రాష్ట్రాలలో అధికారం నిలబెట్టుకోవడం కోసం లేదా అధికారంలో ఉన్న ఇతర పార్టీల ప్రభుత్వాలను కూల్చడం కోసం కాంగ్రెస్ పార్టీ చేయని అరాచకం లేదు. ఇవన్నీ కూడా రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసినవే. ఇప్పుడు కాంగ్రెస్ అడుగుజాడలలో అదే నరేంద్ర మోదీ, అవే ఏజెన్సీలను కాంగ్రెస్ నాయకుల మీదకు ప్రయోగి స్తున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడంలో గానీ, ప్రభుత్వ ఏజెన్సీలను దుర్వినియోగం చేయడంలో గానీ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండేది. ఇప్పుడు అదే పంథాను బిజెపి అనుసరిస్తోంది. మొత్తంగా బిజెపి కాంగ్రెస్‌కన్నా భిన్నంగా ఉండలేకపోతోంది. దీనిని రాజ్యాంగ వ్యవస్థ దుర్వినయోగం అనవచ్చు..రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం అనవచ్చు..మొత్తంగా ప్రజల సంక్షేమానికి చేస్తున్న చర్యలయితే కాదు.

# ఇండియాదా! ఎన్డీయేదా!.. ఢిల్లీ పీఠం ఎవరిది?



న్యూఢిల్లీ: ఇరవైయ్యేళ్ల తర్వాత తిరిగి జూన్ 4న 2004 నాటి పరిస్థితి పునరావృతమవుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ చెబుతున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా దాదాపు ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నరేంద్రమోదీ ప్రభుత్వం దిగిపోతుందన్న ఆశాభావం చాలా మంది ప్రతిపక్ష నాయకుల్లో వ్యక్తం అవుతున్నది. అయితే అది అంత సులువుగా జరుగుతుందా? అన్నది అనుమానం. ఎందుకంటే ఎన్నికల తర్వాత ఏకైక పెద్ద పార్టీ లేక ఎన్నికలకు ముందు ఏర్పడిన ఏకైక పెద్ద కూటమి దేనికి మెజారిటీ సీట్లు వస్తే దానిని ప్రభుత్వం ఏర్పాటుకు పిలవాలని సర్కారియా కమిషన్, పూంఛీ కమిషన్ రెండూ సూచించాయి. ఎన్నికలకు ముందు ఏర్పడిన కూటములను ఒకే పార్టీగా పరిగణించాలని కూడా కమిషన్‌లు సూచించాయి. ఒక వేళ ఏ పార్టీకీ లేక కూటమికీ మెజారిటీ రాకపోతే ఏమి చేయాలో కూడా పూంఛీ కమిషన్ సూచించింది. మెజారిటీ పార్టీ, మెజారిటీ కూటములు ఆవిర్భవించని పక్షంలో ఎన్నికల అనంతరం మెజారిటీని సూచించే కూటమిని లేక పార్టీని ప్రభుత్వ ఏర్పాటుకు పిలువవచ్చునని కమిషన్‌లు సూచించాయి. మార్గదర్శకాల వరుస క్రమాన్ని కూడా స్పష్టంగా పేర్కొన్నాయి. పూంఛీ కమిషన్ సూచించిన దాని ప్రకారం.. ఒక పార్టీకి మెజార్టీ రాని పక్షంలో తొలుత ఎన్నికల ముందు ఏర్పడిన కూటమిలలో దేనికి ఎక్కువ స్థానాలు వస్తే దానిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలి. ఒకవేళ ఇండియా కూటమి మెజార్టీ స్థానాలు గెలిస్తే.. ఇండియా కూటమినే ప్రభుత్వ ఏర్పాటుకు రాష్ట్రపతి ఆహ్వానించాల్సి ఉంటుంది. అయితే.. ఈ మార్గదర్శకాలకు నరేంద్రమోదీ కట్టుబడి ఉంటారా అన్నది అనుమానం. నిజానికి బీజేపీ కూడా ఈ నియమాన్ని దృష్టిలో ఉంచుకునే గత ఐదేళ్లూ మూలన పడేసిన ఎన్‌డీఏను తిరిగి పునరుద్ధరించింది. చిన్నా పెద్ద పార్టీలను పోగేసి పెద్ద కూటమినే ఏర్పాటు చేసింది. అందులో చాలా పార్టీలు ఒకటిరెండు స్థానాలు మాత్రమే గెలిచే స్థాయి ఉన్నవి. ఎన్నికల ఫలితాలు ఎలా ఉండబోతాయి? బీజేపీకి అధికారంలోకి వచ్చేటన్ని స్థానాలు రాకపోయినా ఏకైక పెద్ద పార్టీగా ఆవిర్భవిస్తుందన్న విషయంలో ఎవరికీ సందేహాలు లేవు. రెండు వందల స్థానాలు వచ్చినా అదే ఏకైక పెద్ద పార్టీ అవుతుంది. కానీ ఎన్నికలకు ముందు ఏర్పడిన కూటములు ఉన్నప్పుడు కూటముల బలాన్నే ప్రాతిపదికగా తీసుకోవాల్సి ఉంటుంది. అంటే ఎన్‌డీఏ, ఇండియా కూటములలో దేనికి ఎక్కువ స్థానాలు వస్తే దానినే ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఆహ్వానించాలి. కానీ నరేంద్రమోదీ ఆ సంప్రదాయాన్ని అమలు చేయనిస్తారా? అన్న అనుమానాలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. నరేంద్ర మోదీని కాదని రాష్ట్రపతి ముర్ము వ్యవహరించగలరా? అన్నది సందేహాస్పదం.

మరో రెండు దశల పోలింగ్‌తో లోక్‌సభ ఎన్నికలు ముగియనున్నాయి. జూన్ నాలుగున ఎలాంటి ఫలితం వస్తుందనేది ఇప్పటికే పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయేకు ఆశించినంత స్థాయిలో సీట్లు రాకపోవచ్చనే అంచనాలు రాజకీయ విశ్లేషకుల్లో వెలువడుతున్నాయి. లోక్‌సభలో 543 సీట్లకు గాను ప్రభుత్వ ఏర్పాటుకు ఒక పార్టీ లేదా కూటమికి 272 స్థానాలు అవసరం. అయితే.. ఏ పార్టీ లేదా కూటమి మెజార్టీని సాధించలేని పక్షంలో రాష్ట్రపతి జోక్యం చేసుకుంటారు. బీజేపీ నాయకత్వంలోని ఎన్‌డీఏ కూటమికే మెజారిటీ స్థానాలు వస్తే నరేంద్రమోదీ అధికారానికి పెద్దగా సమస్య ఉండదు. ఎన్‌డీఏకు మెజారిటీ కంటే స్థానాలు తగ్గితేనే సమస్య. ఎన్‌డీఏలో గణనీయంగా స్థానాలు గెలిచే పార్టీలు పెద్దగా లేవు. ఆంధ్రప్రదేశ్‌లోని స్థానాలే వారికి ఆలంబన. బీజేపీకి ఒంటరిగా 2014 ఎన్నికల్లో వచ్చిన 238 స్థానాలే వస్తే ఎన్‌డీఏ భాగస్వామ్య పక్షాల అవసరం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ 25 స్థానాలు, ఒరిస్సా 21 స్థానాలలో అత్యధికం ఎన్‌డీఏకు అనుకూలంగా ఉండే అవకాశం ఉంది. కానీ బీజేపీకి 200 లేక 210 స్థానాలే వస్తే దాని మిత్ర పక్షాల బలం కూడా సరిపోదు. అలా కాకుండా ఇండియా కూటమికే మెజారిటీ స్థానాలు వస్తే సంప్రదాయం ప్రకారం ముందుగా ఇండియా కూటమినే ప్రభుత్వ ఏర్పాటుకు పిలవాల్సి ఉంటుంది. సర్కారియా కమిషన్, పూంఛీ కమిషన్‌ల మార్గదర్శకాల ఉల్లంఘన జరిగితే అది పెద్ద రాజకీయ సంక్షోభానికి దుమారానికి దారితీస్తుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**ఇవీ పూంఛీ కమిషన్ సిఫారసులు..**

అతిపెద్ద రాజకీయ పార్టీ లేదా, కూటమిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలి. ఒక పార్టీకి పూర్తి మెజార్టీ ఉంటే.. సహజంగానే దాని నేత ప్రధాని అవుతారు. అటువంటి పార్టీ లేని పక్షంలో.. కింద పేర్కొన్న ప్రాధమ్యాల ఆధారంగా ఒక పార్టీ లేదా కూటమి నేతను ప్రధానిగా నియమించాలి.

1. ఎన్నికలకు ముందు ఏర్పడిన కూటమి
2. ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల మద్దతు ఉన్న ఏకైక అతిపెద్ద పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కోరవచ్చు.
3. ఎన్నికల అనంతరం ఏర్పడే సంకీర్ణ కూటమి.
4. స్వతంత్ర సభ్యులు, బయటి నుంచి ఇతర పార్టీల మద్దతు కలిగిన ఎన్నికల అనంతరం ఏర్పడిన కూటమి.

**ఇవీ సర్కారియా కమిషన్ సిఫారసులు**

1. తగిన మెజార్టీ కలిగిన అతిపెద్ద రాజకీయ పార్టీ నాయకుడిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలి.
2. ఏ రాజకీయ పార్టీకి సొంతగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల సంఖ్యలో సభ్యుల మద్దతు లేనిపక్షంలో సంకీర్ణ కూటమి నాయకుడిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించి, సభలో బలం నిరూపించుకోవాలని కోరవచ్చు.
3. సంకీర్ణ కూటమి ఎన్నికలకు ముందుగానే ఏర్పడి ఉండాలి.

# ప్రధాని మోదీ చెప్పిన పూరీ జగన్నాథ్ 'రత్నభండార్' తాళంచెవి వివాదం ఏంటి?



పూరీ జగన్నాథ్ దేవాలయం నుంచి కనిపించకుండా పోయిన 'రత్న భండార్' తాళం తమిళనాడుకు చేరిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఒడిశా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాన మంత్రి నిధి ఉన్న గది తాళం చెవిని తమిళనాడుకి పంపించారని అన్నారు. అసలు, పూరీ జగన్నాథ్ ఆలయ రత్న భండార్ అంటే ఏంటి, దాని తాళం ఎలా పోయింది?"జగన్నాథ్ ఆలయ నిధి చుట్టూ జరుగుతున్న ఘటనలపై ఒడిశా ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. నిధి ఉన్న గది తాళం చెవి తమిళనాడుకు పోయిందని అంటున్నారు. దానిని తమిళనాడు ఎవరు పంపించారు? ఎవరు తీసుకెళ్లారు? అలాంటి వారిని మీరు క్షమిస్తారా?" అని ఆయన అన్నారు. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌కు సన్నిహితుడైన మాజీ ఐఏఎస్ అధికారి వి.కార్తీక్ పాండియన్ ఒడిశాలో అధికారంలో ఉన్న బిజూ జనతాదళ్‌లో శక్తివంతమైన వ్యక్తిగా ఎదిగారు. ప్రధాని మోదీ వ్యాఖ్యలు కార్తీక్ పాండియన్‌ను ఉద్దేశించి చేసినవేనని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రధాని ప్రసంగం తర్వాత ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అయితే, ప్రధాని వ్యాఖ్యలను తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ఖండించారు. సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ఆయన ఇలా రాశారు. " ఇది కోట్లాది మంది పూజించే ఆ పూరీ జగన్నాథుడికి, ఒడిశాతో సత్సంబంధాలు, సాన్నిహిత్యం కలిగివున్న తమిళనాడు ప్రజలకు జరిగిన అవమానం. ఇది తమిళ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుంది" అన్నారు. "ఇది జగన్నాథుడిపై అమితమైన భక్తిశ్రద్ధలున్న తమిళ ప్రజలపైకి ఒడిశా ప్రజలను రెచ్చగొట్టడం కాదా? ఆలయ నిధిని దోచుకున్న దొంగలని తమిళ ప్రజలను ప్రధాని మోదీ నిందిస్తున్నారా? తమిళ ప్రజలు నిజాయితీపరులు కాదనడం వారిని అవమానించడం కాదా?." అని ఆయన ప్రశ్నించారు.

**ఏమిటీ వివాదం?**

ఒడిశాలో పార్లమెంట్ ఎన్నికలతో పాటు రాష్ట్ర శాసన సభకు కూడా ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే రెండు దశల ఎన్నికలు జరగ్గా, మరో రెండు దశల ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రచారంలో ప్రధాని చేసిన ప్రసంగం వివాదాస్పదంగా మారింది. ప్రధాన మంత్రి వివాదాస్పద ప్రసంగం వెనక నేపథ్యం ఉందని ఒడిశా రాష్ట్ర రాజకీయ పరిశీలకులు అంటున్నారు. బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా ఒడిశాలోని పూరీ నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. సంబిత్ పాత్రా ఇటీవల మీడియాతో మాట్లాడుతూ, "మోదీని చూసేందుకు లక్షల మంది వస్తుంటారు. ఆ జగన్నాథుడే మోదీకి భక్తుడు. మనమంతా మోదీ కుటుంబ సభ్యులం" అన్నారు. జగన్నాథుడు మోదీ భక్తుడంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆ తర్వాత తన ఎక్స్ ఖాతా ద్వారా సంబిత్ పాత్రా వివరణ ఇస్తూ, "మోదీ జగన్నాథుడి భక్తులు అనబోయి, జగన్నాథుడు మోదీ భక్తుడని అన్నా. అందుకు మూడు రోజుల పాటు ఉపవాసం ఉంటున్నా" అని రాశారు. అయితే, అప్పటికే ఈ వ్యాఖ్యలపై ఒడిశాలో దుమారం రేగింది. సంబిత్ వ్యాఖ్యలకు స్పందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, "ఈ అనంత విశ్వానికి దేవుడు జగన్నాథుడు. ఆ మహాప్రభువుని ఒక మనిషికి భక్తుడిగా పేర్కొనడం దేవుడిని అవమానించినట్లే. ఇది ఒడియా ప్రజలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న జగన్నాథుడి భక్తులను అవమానించడమే. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నా" అని తన ఎక్స్ ఖతాలో రాశారు. సంబిత్ పాత్రా వ్యాఖ్యలపై వివాదం కొనసాగుతుండగానే పూరీ జగన్నాథుడి ఆలయంలో సంపద ఉన్న గది తాళం చెవి గురించి ప్రధాని మోదీ మాట్లాడారు. ఆయన ప్రసంగం తర్వాత, పూరీ జగన్నాథ్ ఆలయంలోని నిధి తాళం కనిపించకుండా పోయిన విషయం మళ్లీ తెరపైకి వచ్చింది.

**రత్న భండార్‌లో రెండు గదులు**

ఒడిశాలోని తీరప్రాంత జిల్లా అయిన పూరీలో జగన్నాథ ఆలయం ప్రపంచ ప్రసిద్ధిగాంచింది. 11వ శతాబ్దంలో పూర్తయిన ఈ ఆలయంలో జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర విగ్రహాలు కొలువుదీరి ఉన్నాయి. సుమారు వెయ్యేళ్లుగా ఎంతోమంది రాజులు ఇక్కడి దేవుడి విగ్రహాలకు బంగారు ఆభరణాలు, విలువైన రాళ్లను కానుకలుగా సమర్పించారు. భక్తులు కూడా ఎన్నో ఆభరణాలను అందజేశారు. ఈ సంపద అంతా ఆలయంలోని 'రత్న భండార్' అనే గదిలో భద్రపరిచారు. ఈ నిధి ఉంచిన రత్న భండార్‌లో రెండు గదులు ఉన్నాయి. ఒకటి బిత్తర్ భండార్ (లోపలి గది), మరోటి బాహర్ భండార్ (బయటి గది). వాటిలో బాహర్ భండార్‌ను అవసరమైనప్పుడు తెరుస్తుంటారు. ప్రతి సంవత్సరం జరిగే రథయాత్ర సందర్భంగా "సునా బేష" అనే బంగారు కవచంతో దేవతలను అలంకరిస్తారు. ఉత్సవాల సందర్భంగా దేవతామూర్తుల అలంకరణకు ఉపయోగించే ఆభరణాలను తిరిగి ఇక్కడ భద్రపరుస్తారు. అయితే, లోపలి గదిని గత 38 ఏళ్లుగా తెరవలేదు.

**చివరిసారి ఎప్పుడు తెరిచారు?**

అధికారిక రికార్డుల ప్రకారం, నిధి ఉన్న గదిని 1978 మే 13 నుంచి జూలై 23 మధ్య ఒకసారి తెరిచారు. ఆ తర్వాత 1985లో భారత పురావస్తు శాఖ ఆ గదిని మరోసారి తెరిచింది. 2018లో ఒడిశా అసెంబ్లీలో రత్న భండార్ లోపలి గదిలో ఎన్ని ఆభరణాలున్నాయనే ప్రశ్న తలెత్తింది. దీనికి అప్పటి న్యాయ శాఖ మంత్రి ప్రతాప్ జెనా సమాధానమిస్తూ, 1978లో నిర్వహించిన సర్వేలో 12,381 బారీల/తులాల బంగారు ఆభరణాలు, 22,153 బారీల/తులాల వెండి పాత్రలు ఉన్నట్లు చెప్పారు. ఒక బారీ లేదా తులం అంటే 11.66 గ్రాములు. అందువల్ల 149.609 కేజీల బంగారు ఆభరణాలు, 258 కిలోల వెండి పాత్రలు ఉన్నట్లు భావించవచ్చు. ఆ తర్వాత సుప్రీం కోర్టులో దాఖలైన కేసు సందర్భంగా, 2018 ఏప్రిల్ 4న రత్న భండార్ లోపలి గదిని తెరిచేందుకు ప్రయత్నించారు. కానీ, దాని తాళం లేకపోవడంతో గది తెరవలేదు. లోపలి గది తాళంచెవి పూరీ జిల్లా కలెక్టర్ వద్ద ఉండాలి. అయితే, ఆ తాళం చెవి ఏమైందో తెలియదు. దీనిపై పెద్ద దుమారం రేగడంతో జూన్ 4న రాష్ట్ర ప్రభుత్వం న్యాయ శాఖను విచారణకు ఆదేశించింది. ఆ తర్వాత 'రత్న భండార్ లోపలి గది మరోతాళం' జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఆర్కైవ్స్‌లో కనిపించినట్లు ఒక లేఖ వచ్చిందని గవర్నర్ తెలిపారు. ఆ తర్వాత కూడా న్యాయ శాఖ విచారణ కొనసాగింది. అదే ఏడాది నవంబర్‌లో 300 పేజీల నివేదికను న్యాయ శాఖ విచారణ కమిటీ ప్రభుత్వానికి సమర్పించింది. ఆ నివేదిక ఇప్పటి వరకూ బయటికి రాలేదు. ఆ తర్వాత కూడా ఈ వివాదం కొనసాగుతూనే ఉన్నప్పటికీ, 2024 రథయాత్ర కోసం రత్న భండార్‌ను తెరవాలని జగన్నాథ ఆలయ నిర్వహణ కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దీనికి సంబంధించి దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిపిన ఒడిశా హైకోర్టు రత్న భండార్‌లోని వస్తువుల జాబితా నిర్ధరణకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి అరిజిత్ పసాయత్

# అమ్మకమిటీలకు ప్రభుత్వ పాఠశాలల బాధ్యత

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించింది. పాఠశాల స్థాయిలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు వేయాలని అందులో ఇందు కోసం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులను అమలు చేయడం,పర్యవేక్షించడం, బలోపేతం చేయడం వంటి పనులు చూసుకుంటాయి. పాఠశాల నిర్వహణ, విద్యార్థులకు పాఠశాలల యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం వంటివి అందించడంతో పాటు అన్ని ప్రభుత్వ పారిశుధ్య పనులను అమ్మ ఆదర్శ కమిటీలే తీసుకుంటాయి. బాలికల మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు కల్పించడం, చిన్న, పెద్ద మరమ్మతు పనులను చేపట్టడం, ఇప్పటికే ఉన్న, పనిచేయని టాయిలెట్ల పునరుద్ధరణ, నిర్వహణ, తరగతి గదుల విద్యుద్దీకరణ, స్కూలు ఆవరణలో పరిశుభ్రతగా ఉండేలా చూడడం, విద్యుత్ బిల్లులను తగ్గించేందుకు సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు, స్కూలు భవనం మొత్తం నిర్వహణ, విద్యార్థులకు యూనిఫారాలు కుట్టించడం వంటి బాధ్యతలను కూడా ఈ కమిటీలకే అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించారు. అమ్మ ఆదర్శ పాటశాల కమిటీలు ప్రతి స్కూలు స్థాయిలో మహిళ స్వయం సహాయక బృందాల నుంచి ఎంపిక చేస్తారు. గ్రామ సంస్థ లేదా ఏరియా స్థాయి సమాఖ్య ప్రెసిడెంట్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు స్కూలు హెడ్ మాస్టర్ మెంబర్ కన్వీనర్‌గా ఉంటారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టే అన్ని కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటారు. ఇలా చేయడం వల్ల వారికి ప్రభుత్వం కొంత మొత్తం చెల్లిస్తుంది. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ ఉండడంతో పాటు మహిళలకు ఆర్థికంగా చేయూతను అందించినట్టు అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. స్కూళ్లలో మౌలిక సదుపాయాల ఏర్పాటుపై రేవంత్ రెడ్డి సీరియస్ గా ఉన్నారు. ఇతర రాష్టాల్లోని సర్కారు బడుల్లో అమలు చేస్తున్న మౌలిక సదుపాయాలను పరిశీలించి రాష్ట్రంలో అమలు చేయాలని అధికారులను ఇప్పటికే ఆదేశించారు. అవసరం అయితే కార్పొరేట్ సంస్థల నంచి సీఎస్?ఆర్? ఫండ్స్? కోసం ప్రయత్నం చేయాలని, సౌకర్యాల మెరుగుపరిచేందుకు ఎన్నారైల సహకారం తీసుకోవాలని అధికారులను ఇప్పటికే ఆదేశించారు.

# కలవరపెడుతున్న హింసా ఘటనలు

అమరావతి, ఎపిలో తాజా ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇవిఎంల ధ్వంసం నేరం అని తెలిసినా ఓ ఎమ్మెల్యే ఇలా తెగించడం దారుణం. అధికార పార్టీ ఎమ్మెల్యే పిన్నెల్లి తీరు రాజకీయాల్లో మాయని మచ్చగా నిలిచిపోనుంది. ఇకపోతే ఓట్ల లెక్కింపు రోజున రాష్ట్రంలో భారీగా అల్లర్లు జరుగుతాయనే సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పరస్పరం దాడులకు దిగే అవకాశం ఉందంటూ నిఘా విభాగం వరుస హెచ్చరికలతో చర్యలకు సిద్ధమయ్యారు. ఈ నెల 13న పోలింగ్ రోజు, ఆ తర్వాత చోటు చేసుకున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లాల్లో ముమ్మర గాలింపు చర్యలు మొదలయ్యాయి. మరీ ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగాలు పల్నాడు, రాయలసీమ జిల్లాల పోలీసు అధికారులను అప్రమత్తం చేశాయి. పోలింగ్ తర్వాత జరిగిన అల్లర్లను అడ్డుకోలేకపోవడం, విధి నిర్వహణలో నిర్లక్ష్యం, ఎస్పీల నుంచి ఎస్‌ఐల దాకా అధికారులపై ఈసీ చర్యలతో ఇప్పటి నుంచే జాగ్రత్త పడుతున్నారు. కౌంటింగ్ రోజు ఎలాంటి హింసాత్మక ఘటనలకు అవకాశంఇవ్వకుండా పోలీస్ యంత్రాంగం రంగంలోకి దిగింది. ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు జూన్ 4న జరగనుంది. అయితే తాజా ఘటనల నేపథ్యంలో ఔంటింగ్ ముగిసినా నెలాఖరు వరకూ కేంద్ర సాయుధ బలగాలను రాష్ట్రంలోనే కొనసాగించాలని సీఈసీ ఆదేశించింది. ఇప్పటికే కేంద్ర హోంశాఖ పంపిన 25 కంపెనీల ఫోర్స్....రాష్ట్రంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో ఉంది. కౌంటింగ్ అనంతరం అధికారంలోకి వచ్చే పార్టీ, ఓడిన పార్టీకి చెందిన శ్రేణులు పరస్పరం దాడులు చేసుకునే అవకాశం ఉందన్న నిఘా హెచ్చరికలతో ఈ బలగాలను కొనసాగిస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై ప్రశాంత వాతావరణం ఏర్పడిన తర్వాతే కేంద్ర సాయుధ బలగాలు రాష్ట్రం నుంచి తిరిగి వెళ్లనున్నాయి. ఇకపోతే నిఘా వర్గాల హెచ్చరికతోపాటు పోలీసులకు అందిన సమాచారంతో మంగళవారం వేకువజాము నుంచే జిల్లాల్లో కార్డన్ సెర్చ్ మొదలైంది. సమస్యాత్మక ప్రాంతాలు, అనుమానిత వ్యక్తులు, ముఖ్యమైన కూడళ్లు, గడ్డి వాములు, పశువుల పాకలు, పండ్ల తోటలు.....ఇలా ఒకచోటంటూ లేకుండా జల్లెడ పడుతున్నారు. కత్తులు, ఇనుప రాడ్లు, కర్రలు, బరిసెలు, పేలుడు పదార్థాలు, మద్యం నిల్వలు, రికార్డుల్లేని వాహనాలు, అనుమానితుల కదలికలు ఏదీ వదిలి పెట్టడం లేదు. ఎటువంటి పత్రాలులేని 1104వాహనాలను జప్తు చేశామని, 482లీటర్ల నాటుసారా, సుమారు 480లీటర్ల నాన్ డ్యూటీ మద్యం స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ, గుడివాడ నియోజకవర్గాల్లో ఇంటింటికీ తిరిగి పోలీసులు తనిఖీలు సాగించారు. నూతన వ్యక్తుల సంచారంపై ఆరా తీశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని సమస్యాత్మక గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు, పరిసరాలు, గడ్డి వాములలో మంగళవారం సోదాలు నిర్వహించారు. మారణాయుధాల కోసం అణువణువూ గాలించారు. అనకాపల్లి జిల్లాలో పోలీసులు మంగళవారం తనిఖీలు జరిపారు. ఎటువంటి పత్రాలు లేని 119 ద్విచక్ర వాహనాలను, ఐదు ఆటోలను, రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాల్లో ఎక్కడికక్కడ కా÷-డ్గ÷న్ సెర్చ్ (తనిఖీలు) చేపట్టి గట్టి చర్యలు తీసుకోవాలని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఆదేశించారు. ఈ ఆదేశాలతో ఎస్పీలు... జిల్లాల్లో బృందాలను ఏర్పాటుచేశారు. కౌంటింగ్ ప్రక్రియ ముగిసేవరకూ ఎలాంటి సెలవుల్లేవంటూ సిబ్బందితో పోలీసు అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా జల్లెడ పడుతున్నారు. పోల్ డే హింస జరిగిన ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించి... ప్రతి ఇల్లూ, ప్రతి మలుపులోనూ పోలీసులు తనిఖీ చేస్తున్నారు. ఎటువంటి మారణాయుధాలు ఉన్నా స్వచ్ఛందంగా ఇవ్వాలని, తాము గుర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయంటూ ఇళ్ల వద్దకెళ్లి అడుగుతున్నారు. కౌంటింగ్ హిస్టరీ షీట్స్ ఉన్న ప్రతి ఒక్కరినీ అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తున్నారు. సంఘ విద్రోహశక్తుల కదలికలపై నిఘాపెట్టి ఏ మాత్రం అనుమానం వచ్చినా అరెస్టు చేస్తున్నారు. వారిని దూరంగా ఉండే పోలీసు స్టేషన్లకు తరలిస్తున్నారు. పోలింగ్ రోజు హింసకు పాల్పడిన వేలాది మందిని వెతికేందుకు పదుల సంఖ్యలో పోలీసు బృందాలు తిరుగుతున్నాయి. రాష్ట్రం దాటి వెళ్లినవారిని సైతం రప్పించి మరీ అదుపులోకి తీసుకొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గడిచిన మూడు రోజుల్లో 301 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్లు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తెలిపారు.

# బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి దారుణహత్య

వనపర్తి, వనపర్తి జిల్లాలో బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి (45) దారుణహత్యకు గురయ్యారు. కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో గత అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. రాత్రిపూట ఆరుబయట నిద్రిస్తున్న ఆయనను గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో తల నరికి చంపేశారు.బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీధర్ రెడ్డి (45) కుటుంబాన్ని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పరామర్శించారు. తన అనుచరుడు బొడ్డు శ్రీధర్ రెడ్డి భౌతికకాయాన్ని చూసి హర్షవర్ధన్ రెడ్డి కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయ కక్షతోనే శ్రీధర్‌రెడ్డిని హత్య చేశారని ఆయన ఆరోపించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయన్నారు. ఇటీవల బీఆర్ఎస్ మద్దతుదారులపై వరుసగా దాడులు జరుగుతున్నాయని హర్షవర్ధన్‌రెడ్డి చెప్పారు. దీనిపై డీజీపీకి ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కాగా కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో గత అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. రాత్రిపూట ఆరుబయట నిద్రిస్తున్న ఆయనను గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో తలనరికి చంపేశారు. ఘటనస్థలానికి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఉదయం కొల్లాపూర్‌కు బయలుదేరారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీధర్ రెడ్డి హత్యకు గురైన నేపథ్యంలో వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులను కేటీఆర్ పరామర్శించనున్నారు. కేటీఆర్ వెంట శ్రీనివాస్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గువ్వల బాలరాజు, మన్నె క్రిశాంక్, పలువురు నేతలు ఉన్నారు.

# జిల్లాలో బోల్తాపడ్డ బస్సు: ఇద్దరు చిన్నారుల మృతి

కర్నూలు,కర్నూలు జిల్లా కోడుమూరు సమీపంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి 40 మందికిపైగా ప్రయాణికులతో ఆదోనికి వెళ్తున్న బస్సు గత అర్ధరాత్రి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్‌కు చెందిన లక్ష్మి (13), గోవర్ధన (8) అనే ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులు కోడుమూరు, కర్నూలు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. బస్సు డ్రైవర్ ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేసే క్రమంలో వేగంగా నడపడంతో కోడుమూరు-ప్యాలకుర్తి మధ్య ప్రమాదం జరిగింది.

# ఎందుకంత ధీమా?

న్యూఢిల్లీ : నరేంద్రమోదీ మూడోసారి ప్రధాన మంత్రి కాబోవడం లేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తన ఎన్నికల ప్రచార సభల్లో పదే పదే ప్రస్తావిస్తున్నారు. అందరికీ అది ఒక ఎన్నికల ప్రచార ఎత్తుగడగా కనిపించవచ్చు. అయితే.. ఎన్డీయే ఈసారి 272 మార్కును దాటే అవకాశాలు లేవని కాంగ్రెస్ బలంగా విశ్వసిస్తున్నది. కొన్ని చోట్ల కొత్తగా బీజేపీ విజయాలు సాధించినప్పటికీ.. అనేక రాష్ట్రాల్లో ఆ పార్టీ గణనీయంగా సీట్లను కోల్పోబోతున్నదనేది రాజకీయ విశ్లేషకులు సైతం చెబుతున్నారు.ప్రత్యేకించి మహారాష్ట్ర, బీహార్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, హర్యానాలో బీజేపీ, దాని మిత్రపక్షాల సీట్లకు భారీగా గండిపడుతుందని అంచనా వేస్తున్నారు. ఢిల్లీ, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, జార?ండ్, అసోంలో సైతం ఎన్డీయే సీట్లు తగ్గే అవకాశం ఉందని అంటున్నారు. తెలంగాణలో, ఒడిశాలో బీజేపీ ఎంత మేరకు సీట్లు సాధిస్తుందనేది అనుమానమే. తమిళనాడు, కర్ణాటకలో మాత్రం కాంగ్రెస్‌కు తిరుగులేదని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. 'బెంగాల్‌లో బీజేపీ పుంజుకుంటుందని మేం భావించడం లేదు. 2019లో వాళ్లు 18 సీట్లలో గెలిచారు. ఈసారి 14 నుంచి 15 సీట్లకు పరిమితం కావచ్చని మాకు అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.ఒడిశాలో ఒకటి లేదా రెండు సీట్లు గెలుస్తారేమో. బీజేడీ, బీజేపీ మధ్య ఒక విధంగా యుద్ధమే సాగుతున్నది. ఈసారి నవీన్ పట్నాయక్.. మోదీకి ఆయన స్థానమేంటో చూపిస్తారు' అని ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అన్నారు. బీజేపీ కొత్తగా దేశవ్యాప్తంగా ఐదారు సీట్లలో గెలుస్తుందని, కానీ.. 60 నుంచి 70కి పైగా స్థానాల్లో ఓడిపోబోతున్నదని అన్నారు. 'అందుకే మోదీ మూడోసారి ప్రధాని కాబోవడం లేదని రాహుల్‌గాంధీ, మా పార్టీ అధినే ఖర్గే చెబుతున్నారు. వాస్తవానికి బీజేపీ గ్రాఫ్ దిగజారిపోతున్నది. చివరి దశ పోలింగ్ ముగిసే నాటికి బీజేపీ పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది' అని ఆయన అంచనా వేశారు.బీహార్, కర్ణాటక, హర్యానాల్లో బీజేపీ భారీగా సీట్లు కోల్పోతుందని అర్థమవుతున్నదని మరో సీనియర్ నేత చెప్పారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఓటరు తీర్పు నాటకీయంగా మారిపోనున్నదని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్నారని తమకు క్షేత్రస్థాయి నివేదికలు అందుతున్నాయని చెప్పారు. మోదీ హామీలు, రాజకీయాలపై మహారాష్ట్రలో ప్రజలను అనేక స్వచ్ఛంద సంస్థలు, పౌర సంస్థలు చైతన్యం చేస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కొన్ని ప్రాంతాల్లో మోదీ వ్యతిరేకత ఉన్నదని ఆయన అన్నారు.మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రేపట్ల సానుభూతి, ఇద్దరు గుజరాతీ నాయకులైన మోదీ, అమిత్‌షాల మహారాష్ట్ర వ్యతిరేక వైఖరి, కాంగ్రెస్, పవార్, ఉద్ధవ్ పార్టీల ఉమ్మడి బలం అనే అంశాలు బీజేపీకి ఇబ్బందికరంగా పరిణమిస్తాయని చెప్పారు. రాష్ట్రంలోని మొత్తం 48 సీట్లు నిట్టనిలువునా చీలిపోతాయని బీజేపీ నాయకులు సైతం అంగీకరిస్తున్నారని ఆయన అన్నారు. మహా వికాస్ అఘాడీకి ఈసారి 30కిపైగా సీట్లు వస్తాయని స్థానిక నేతలు చెబుతున్నారని తెలిపారు. గత ఎన్నికల్లో ఎన్డీయేకు 42 సీట్లు వచ్చాయి. అంటే.. ఈసారి ఎన్డీయేకే కాకుండా.. బీజేపీకి సైతం గట్టి ఎదురుదెబ్బ మహారాష్ట్ర రూపంలో ఎదురుకానున్నదని అంటున్నారు.యూపీపైనా కాంగ్రెస్‌లో గట్టి విశ్వాసం కనిపిస్తున్నది. మొత్తం 80 సీట్లలో బీజేపీ 70 సీట్లు గెలుచుకోకుండా అడ్డుకోవాలని తాము భావించామని సీనియర్ నేత ఒకరు చెప్పారు. అయితే.. ఇండియా కూటమిలో మాయావతి చేరకపోవడం ఒక ఇబ్బందికర అంశమని అన్నారు. అయితే.. ధరల పెరుగదల, నిరుద్యోగం, అగ్నివీర్ అంశాలు రామ మందిరం అంశాన్ని బీట్ చేశాయని చెప్పారు. బీజేపీకి 400 సీట్లు దాటితే రాజ్యాంగాన్ని మార్చివేస్తారన్న అంశం దళిత, బడుగు వర్గాల్లోకి బలంగా వెళ్లిందని అన్నారు. తన మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌ను ఎన్నికల బరి నుంచి తప్పించడంతో బీజేపీకి వ్యతిరేకంగా బీఎస్పీ పోరాడబోదన్న అంశం ప్రజలకు స్పష్టమైందని ఆయన చెప్పారు.దళితులు, యువత నుంచి తమ పార్టీకి గట్టి మద్దతు లభిస్తున్నదని సీనియర్ నేత చెప్పారు. అగ్నివీర్ పథకం, జాట్‌లు, రాజ్‌పుత్‌ల ఆందోళన రాజస్థాన్‌లో తమకు సహకరిస్తాయని అన్నారు.

# ఆరోపణల దుమారంలో 'ఆప్'



ఈ నెల 25న ఢిల్లీలో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆమ్‌ఆద్మీ పార్టీ అనేక ఆరోపణలు దుమారంలో ఇరుక్కోవడం ఆ పార్టీకి అగ్నిపరీక్షే. ముఖ్యంగా తాజా గా ఆప్ రాజ్యసభ సభ్యురాలు స్వాతీ మాలీవాల్‌పై కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్‌కుమార్ దాడి చేయడం, నివేదిక కేజ్రీవాల్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అత్యంత వివాదాలకు దారి తీసింది. కేజ్రీవాల్‌ను ఆయన అధికారిక నివాసంలో కలుసుకోడానికి మే 14న తాను వస్తానంటే ఆయన నివాసంలోనే బిభవ్‌కుమార్ క్రూరంగా దాడి చేశారని పోలీస్‌లకు ఫిర్యాదు చేయడంతో చివరకు బిభవ్‌కుమార్‌ను పోలీస్‌లు అరెస్ట్ చేశారు.ఆమెపై దాడి వల్ల గాయాలయ్యాయని కూడా వైద్య నివేదిక నిర్ధారించడం స్వాతి ఆరోపణలకు బలం చేకూర్చింది. దర్యాప్తు ముమ్మరం అయింది.సిట్ ఏర్పాటు. సిఎం పేషీ సిబ్బందిని, సెక్యూరిటీ సిబ్బంది నుంచి వాంగ్మూలాలు సేకరిస్తున్నారు. దాడి జరిగిన సమయంలో కేజ్రీవాల్ నివాసం లోని సిసి ఫుటేజీలో రికార్డు కాకపోవడం అనుమానాలకు దారి తీయడంతో ఫోరెన్సిక్ పరీక్షకు పంపారు. బిభవ్‌కుమార్ మొబైల్ ఫోన్ కూడా పని చేయని కాల్ డేటాను సేకరించడానికి ప్రయత్నించారు. కేజ్రీవాల్ బెయిల్‌పై బయటకు వచ్చిన కొన్ని రోజుల్లోనే ఈ పరిణామాలు జరగడం ఆప్ పార్టీకే కాదు, కూటమిలోని పార్టీలకు కూడా తలనొప్పిగా మారింది. అసలు బిభవ్‌కుమార్ దాడి చేయడానికి కారణాలేమిటి? ఇంతవరకు బయటపడలేదు.స్వాతీమాలీవాల్ ఆమ్‌ఆద్మీ పార్టీ పుట్టిన దగ్గర నుంచి పార్టీలో ఉన్నారు. అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో కేజ్రీవాల్‌తో పాటు ఆమె కూడా కీలక పాత్ర పోషించారు. ఈ కారణంగానే ఢిల్లీ ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ పగ్గాలు చేపట్టారు. ఆమె సమర్థతకు గుర్తింపుగా ఈ ఏడాది రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నుకొని నియమించింది. మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా ఉన్న సమయంలో స్వాతి దాదాపు 17 వేల కేసులను పరిష్కరించగలిగినట్లుగా పేరు పొందడం, నియామకాల్లో అవకతవకలకు వచ్చినట్లు ఆరోపణలు కూడా వచ్చాయి. ఈ ఆరోపణలను ఆసరా చేసుకుని బిజెపి భయపెట్టడం వల్లనే ఆడిస్తున్న రీతిలో స్వాతి ఆడుతోందని ఆమ్‌ఆద్మీ పార్టీ విమర్శలు గుప్పిస్తోంది. కేజ్రీవాల్ అత్యంత విశ్వసనీయంగా వ్యవహరించిన ఆమె ఒక్కసారి కేజ్రీవాల్ ప్రభుత్వానికి ఎదురు తిరగడం ఊహించని పరిణామం.మే 14న స్వాతిపై బిభవ్‌కుమార్ అమర్యాదగా ప్రవర్తించారని ఆప్‌నేత సంజయ్ సింగ్ బహిరంగంగా ప్రకటించారు. కేజ్రీవాల్ ఈ సంఘటనను గుర్తించారని, కఠినమైన చర్యలు తీసుకుంటారని కూడా సంజయ్ సింగ్ ప్రకటించారు.కానీ బిభవ్‌కుమార్‌కు వ్యతిరేకంగా కేజ్రీవాల్ ఎలాంటి చర్య తీసుకోలేదు సరికదా ఉత్తరప్రదేశ్ ఎన్నికల ప్రచారానికి తనతోపాటు బిభవ్‌కుమార్‌ను తీసుకెళ్లడం మరింత వివాదాస్పదమైంది. కేజ్రీవాల్ మౌనం వహించడం, ఆప్‌పార్టీ స్వాతిపై విమర్శలకు దిగడం మరో మలుపు తిరిగింది. బిజెపికి స్వాతి పావుగా మారారని ఆప్ ధ్వజమెత్తుతోంది.మరోపక్క ఇండియా కూటమిలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ కూడా కేజ్రీవాల్ మౌనాన్ని ప్రశ్నిస్తోంది. మహిళలకు ప్రాధాన్యత ఇచ్చే చట్టాల కోసం ప్రచారం సాగించిన కేజ్రీవాల్ ఇప్పుడు మహిళలపై అఘాయిత్యాల పట్ల అదీనూ స్వంత ఎంపీ స్వాతీ మాలీవాల్‌పై జరిగిన దాడి పట్ల నిర్లక్షం వహించడం ఏమిటని ప్రశ్నిస్తోంది. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక కూడా స్వాతీమాలీవాల్ పక్షాన నిలబడతానని ప్రకటించారు గాంధీ. మీడియా ప్రసారాలు కానీ, రాజకీయ పోరాటాలు కానీ నికార్సయిన వాస్తవాన్ని నిర్ణయించలేవు. నిష్పక్షపాత దర్యాప్తు ఒక్కటే దీనికి పరిష్కారం. ఇలాంటి పరిస్థితుల్లో కేజ్రీవాల్ స్వాతీమాలీవాల్ విషయంలో సరైన నిర్ణయం ప్రకటించడం అవసరం. తనకేమీ పట్టనట్టు వ్యవహరించడం, బిజెపియే ఇదంతా చేస్తోందని ఆరోపించడం సరైన సమాధానం కాదు.రాజకీయాలు క్షీణిస్తున్న తరుణంలో సరైన స్పందనలో భాగంగా ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఆదర్శాలు వల్లెవేస్తూ తలెత్తిన పార్టీ ఇప్పుడు అనేక ఆరోపణలను ఎదుర్కొంటోంది. అవినీతి, బంధుప్రీతి నుంచి నిరంకుశత్వం, విషపురుషత్వం వరకు అనేక అవకతవకలతో తమ మిత్రపక్షాలను ఎదుర్కొంటున్నారు. ఒక దశాబ్దానికి పైగా మనుగడ సాగిస్తున్నప్పటికీ, ప్రజల పరిశీలన నుండి, లేదా అంతర్గత జవాబుదారీ దూరమై. నిర్ణయాలు తీసుకునే సంస్థాగత వ్యవస్థ ఇంకా రూపుదిద్దుకోలేదు. తరచుగా మధ్యవర్తిత్వ చర్యలను ఆశ్రయిస్తోంది. ఇప్పుడు మాలీవాల్ కేసు దర్యాప్తు ఫలితంతో, రాజకీయ ప్రయోజనాల కోసం దర్యాప్తు సంస్థలను వినియోగించే బిజెపి ధోరణికి సంబంధం లేకుండా, ఆమ్‌ఆత్మీ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవడం తక్షణ కర్తవ్యం.

# పాలస్తీనాను కొన్ని దేశాలు ఎందుకు ప్రత్యేక దేశంగా గుర్తించవు?



పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తూ స్పెయిన్, నార్వే, ఐర్లాండ్ దేశాలు బుధవారం సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. ఈ నెల 28 నుంచి తమ ఈ గుర్తింపు నిర్ణయం అమల్లోకి వస్తుందని తెలిపాయి.ఈ మూడు దేశాలు చేసిన ప్రకటనను పాలస్తీనా నేతలు స్వాగతించారు. పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్(పీఎల్‌ఓ) దీన్ని "చరిత్రాత్మక ప్రకటన'గా అభివర్ణించింది.పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించడం ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్యలో శాంతి చర్చల పురోగతికి ఉపయోగపడుతుందని ఈ దేశాలు భావిస్తున్నాయి.అయితే, ఈ ప్రకటనపై ఇజ్రాయెల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అక్టోబర్ 7న జరిగిన దాడుల వీడియోను చూడాలంటూ ఆ మూడు దేశాల రాయబారులకు తెలుపుతూ ఇజ్రాయెల్ సమన్లు జారీ చేసింది."హమాస్ హంతకులకు, రేపిస్టులకు బంగారు పతకం ఇవ్వాలని స్పెయిన్, నార్వే, ఐర్లాండ్ చేసిన ప్రకటనను చరిత్ర గుర్తుంచుకుంటుంది." అని ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ అన్నారు.పాలస్తీనా ప్రత్యేక హోదాను ఇజ్రాయెల్ గుర్తించడం లేదు. వెస్ట్ బ్యాంకు, గాజాలో పాలస్తీనాను ప్రత్యేక దేశంగా ఏర్పాటు చేయడాన్ని ప్రస్తుతం ఇజ్రాయెల్ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇజ్రాయెల్ ఉనికికి ఇది ముప్పుగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేస్తోంది.పాలస్తీనా ప్రత్యేక దేశం హోదాను సుమారు 140 దేశాలు గుర్తిస్తున్నాయి. వాటిలో ఐరాసలోని అరబ్ గ్రూప్ దేశాలు, ఇస్లామిక్ కోపరేషన్ ఆర్గనైజేషన్, అలీనోద్యమ సభ్య దేశాలు ఉన్నాయి.అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రేలియా వంటి చాలా దేశాలు మాత్రం పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించడం లేదు.పరిస్థితులు బాగున్నప్పుడు పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించేందుకు కృషి చేస్తామని మార్చిలో జరిగిన ఈయూ దేశాల నేతల శిఖరాగ్ర సమావేశంలో స్పెయిన్, ఐర్లాండ్, మాల్టా, స్లోవెనియా దేశాలు ప్రకటించాయి.ఈ ప్రకటనకు ముందు, కేవలం తొమ్మిది ఈయూ దేశాలు మాత్రమే పాలస్తీనాకు ప్రత్యేక దేశం హోదాను ఇచ్చేందుకు మద్దతు ఇచ్చాయి. వీటిలో చాలా దేశాలు సోవియట్ బ్లాక్‌లో భాగమైనప్పుడే అంటే 1988లోనే ఈ నిర్ణయం తీసుకున్నాయి.ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి(యూఎన్ఎస్‌సీ)లో పాలస్తీనాకు శాశ్వత సభ్యత్వం ఇచ్చేందుకు ఓటింగ్ నిర్వహించిన నెల తర్వాత స్పెయిన్, నార్లే, ఐర్లాండ్ దేశాలు సంయుక్తంగా ఈ ప్రకటన చేశాయి.ఇజ్రాయెల్‌కు దీర్ఘకాలంగా మిత్రదేశంగా ఉన్న అమెరికా ఈ తీర్మానాన్ని వీటో చేసింది. ఈ మండలిలోని 12 సభ్య దేశాలు ఈ తీర్మానానికి అనుకూలంగా ఓటేశాయి. వాటిలో అమెరికా మిత్రదేశాలు ఫ్రాన్స్, జపాన్, దక్షిణ కొరియాలు ఉన్నాయి. బ్రిటన్, స్విట్జర్లాండ్ దేశాలు ఈ తీర్మాన ఓటింగ్ ప్రక్రియకు గైర్హాజరు అయ్యాయి.అల్జీరియా ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని ఒకవేళ భద్రతా మండలి ఆమోదించి ఉంటే, పాలస్తీనాకు అవసరమైన మూడింట రెండొంతుల మెజార్టీ ఉందని ఒప్పుకుంటూ జనరల్ అసెంబ్లీ దీనిపై ఓటింగ్ నిర్వహించేది.అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా లేదా చైనా వంటి ఐదు శాశ్వత సభ్య దేశాలు ఎవరైనా దీన్ని వీటో చేయకపోతే, ఐరాస భద్రతా మండలి ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి ఆమోదం లభించేది.అమెరికా ఈ తీర్మానాన్ని వీటో చేయడం అనైతికమని పాలస్తీనా అథారిటీ అధ్యక్షులు మహమూద్ అబ్బాస్ అన్నారు. ఈ తీర్మానం ప్రవేశపెట్టడాన్ని సిగ్గుచేటుగా అభివర్ణిస్తూ.. ఇజ్రాయెల్ మండిపడింది."ద్విదేశ పరిష్కారానికి అమెరికా బలమైన మద్దతు ఇస్తోంది. మేం వేసిన ఈ వీటో ఓటింగ్ పాలస్తీనాకు ప్రత్యేక హోదా వ్యతిరేకించడాన్ని ప్రతిబింబించదు. కానీ, ఇరు వర్గాల మధ్య నేరుగా చర్చలు జరపడం ద్వారా మాత్రమే దీన్నిప్రత్యేక దేశంగా గుర్తించగలం" అని ఐరాసకు అమెరికా డిప్యూటీ అంబాసిడర్ రాబర్ట్ వుడ్ భద్రతామండలికి చెప్పారు.

ఇజ్రాయెల్‌తో చర్చల ద్వారా ఎలాంటి ఒప్పందానికి రాకపోతుండటంతో కొన్ని దేశాలు పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించడం లేదు.

"పాలస్తీనాను ఒక దేశంగా ఏర్పాటు చేయాల్సినవసరం ఉన్నప్పటికీ, పాలస్తీనా ప్రజలు ఆశిస్తున్న స్వయం నిర్ణయాధికారంపై ఇజ్రాయెల్‌కు వీటో అధికారమిచ్చేలా ఇజ్రాయెల్-పాలస్తీనాల మధ్య ప్రత్యేక చర్చలకు అమెరికా పట్టుబడుతుంది" అని లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో అంతర్జాతీయ సంబంధాలు, మధ్య ప్రాచ్య రాజకీయాల ప్రొఫెసర్ ఫవాజ్ గెర్జెస్ అన్నారు.1990ల్లో శాంతి చర్చలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత ఇజ్రాయెల్, పాలస్తీనా ప్రజలు వేరువేరు దేశాలలో పక్కపక్కనే నివసించేందుకు వీలు కల్పించే ద్విదేశ పరిష్కార లక్ష్యాన్ని నిర్దేశించాయి.2000 ప్రారంభం నాటి నుంచి ఈ శాంతి చర్చలు పురోగతి నెమ్మదించింది. 2014 ముందు కూడా వాషింగ్టన్‌లో ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్యలో జరిగిన చర్చలు విఫలమయ్యాయి.కీలకమైన విషయాలకు పరిష్కారం లేకుండా పోయింది. వాటిలో సరిహద్దులు, పాలస్తీనా దేశ భవిష్యత్, జెరూసలెం స్టేటస్, 1948-49 యుద్ధంలో శరణార్థులుగా మారిన పాలస్తీనియన్ల పరిస్థితేంటి వంటి వాటికి పరిష్కారం లభించలేదు.

పాలస్తీనియన్లకు ఐరాసలో సభ్యత్వాన్ని ఇజ్రాయెల్ బలంగా వ్యతిరేకిస్తోంది. "ఈ చర్చలు జరగడం ఇప్పటికే నరహత్యా ఉగ్రవాద విజయానికి కారణం. అక్టోబర్ 7న జరిగిన హమాస్ దాడుల తర్వాత ఉగ్రవాదానికి బహుమతిగా విజయవంతంగా ఈ బిడ్ నిలుస్తుంది" అని ఏప్రిల్ నెల ప్రారంభంలో వార్తా సంస్థ ఏఎఫ్‌పీకి ఇజ్రాయెల్ ఐరాస రాయబారి గిలాడ్ ఎర్డాన్ చెప్పారు.ఇజ్రాయెల్‌తో మంచి సంబంధాలున్న దేశాలు, పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించడం వల్ల తమ మిత్రదేశానికి కోపం తెప్పించినట్లవుతుందని భావించాయి.1933లో మాంటెవీడియో కన్వెన్షన్‌లో నిర్దేశించిన దేశ హోదా కీలక అర్హతలకు పాలస్తీనియన్లు సరిపోవడం లేదని ఇజ్రాయెల్ మద్దతుదారులు కొందరు అంటున్నారు.

శాశ్వత జనాభా, నిర్దేశిత భూభాగం, ప్రభుత్వం, ఇతర దేశాలతో సంబంధాలను ఏర్పాటు చేసుకునే సామర్థ్యాలకు సంబంధించి మాంటెవీడియో కన్వెన్షన్‌లో ఒప్పందాలు జరిగాయి.

ఐరాసలో పాలస్తీనా భూభాగాలకు ఉన్న హోదా ఏంటి?

'హోలీ సీ' లాగా పాలస్తీనియన్లకు నాన్-మెంబర్ అబ్జర్వర్ స్టేట్ హోదా ఉంది.ఐరాసలో శాశ్వత సభ్యత్వం కోసం పాలస్తీనా 2011లోనే దరఖాస్తు పెట్టుకుంది. కానీ, ఐరాస భద్రతా మండలిలో అవసరమైన మద్దతు లేకపోవడంతో ఇది విఫలమైంది. ఆ దరఖాస్తు ఓటింగ్‌కు రాలేదు.తీర్మానాలలో ఓటు హక్కులు ఇవ్వకుండా, జనరల్ అసెంబ్లీ చర్చలలో పాల్గొనేందుకు వీలు కల్పిస్తూ 2012లో 'నాన్ మెంబర్ అబ్జర్వర్ స్టేట్' హోదాను కల్పించింది ఐక్యరాజ్యసమితి.వెస్ట్ బ్యాంకు, గాజా స్ట్రిప్ ప్రజలు స్వాగతించిన, అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు వ్యతిరేకించిన 2012 నిర్ణయంతో పాలస్తీనియన్లు ఐరాస ఉన్నత న్యాయస్థానం వంటి ఇతర అంతర్జాతీయ సంస్థలలో చేరేందుకు అనుమతి ఉంటుంది. ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టులో ఇది 2015లో చోటు దక్కించుకుంది."ఐరాసలో శాశ్వత సభ్యత్వం పొందడం వల్ల, పాలస్తీనియన్లకు మరింత దౌత్య సహకారం అందుతుంది. తీర్మానాలకు నేరుగా స్పాన్సర్ చేసే సామర్థ్యం పొందుతుంది. జనరల్ అసెంబ్లీలో ఓటు వేయొచ్చు(సభ్యత్వం లేని దేశాలు జనరల్ అసెంబ్లీలో పాల్గొనవచ్చు, కానీ ఓటేయడానికి వీలు లేదు). భద్రతా మండలిలో అవసరమైన మేరకు ఓటు హక్కు లభిస్తుంది." అని వాషింగ్టన్‌లోని మధ్య ప్రాచ్య ఇన్‌స్టిట్యూట్ థింక్ ట్యాంక్‌లో పాలస్తీనా, పాలస్తీనా-ఇజ్రాయెల్ వ్యవహారాలకు ప్రోగ్రామ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న ఖలిద్ ఎల్గిండి చెప్పారు." ఇవేమీ కూడా ద్విదేశ పరిష్కారాన్ని తీసుకురాలేవు. ఈ పరిష్కారం ద్వారా మాత్రమే ఇజ్రాయెల్ ఆక్రమణను ఆపవచ్చు" అని అన్నారు.ఐరాసలో శాశ్వత సభ్యత్వం పొందడంతో పాలస్తీనా అధికారులు అంతగా సాధించేది ఏమీ ఉండదని లండన్‌లోని ఓరియంటల్, ఆఫ్రికన్ స్టడీస్ స్కూల్‌లో డెవలప్‌మెంట్ స్టడీస్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న గిల్బర్ట్ అచ్కార్ చెప్పారు.

# బుద్ధుని సందేశం ఎప్పటికీ అవసరం

హైదరాబాద్,తెలంగాణలో బౌద్ధ బిక్షులకు తగిన గౌరవం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాజ్యం, అధికారం ఉండి వాటిని కాదని 29 ఏళ్ల వయసులో శాంతి కోసం బుద్ధుడు ఆలోచించారన్నారు. రెండున్నర వేల సంవత్సరాలుగా బౌద్ధ సిద్ధాంతం నిలబడి ఉందని ఉద్ఘాటించారు. సికింద్రాబాద్‌లోని మహా బుద్ధ విహార్‌ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గొప్ప క్షేత్రాన్ని సందర్శించిన అనుభూతి కలిగిందని తెలిపారు.ప్రతి పనిని ధ్యానంగా చేయాలన్న సూచనలో చాలా అర్థం ఉందని ఈ సూక్తిలో నుంచి ఎంతో స్ఫూర్తిని పొందారని చెప్పారు. ఏ పని అయినా తాను ఎంతో ధ్యానంగా చేస్తానని స్పష్టం చేశారు. ధ్యాన మందిరం కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేస్తానని అన్నారు. ఒక పాఠశాలను నిర్వహించాలని తాను కోరుతున్నానని చెప్పారు. సమాజంలో అసహనం, అసూయ పెరిగిపోతున్నాయని అన్నారు. సమాజంలో స్పర్థలు, ఉద్వేగాలు పెరిగేలా వాతావరణం నెలకొని ఉందన్నారు. బుద్ధుని సందేశం దేశానికి ఇప్పుడు ఎంతో అవసరమన్నారు. బుద్ధుడి సందేశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరికి చేరవేయడానికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం మీది... అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# బిజెపి ఎంపి జయంత్ సిన్హాకు నోటీసులు

రాంచీ,ఎన్నికల ప్రచారంలో ఎందుకు పాల్గొనలేదంటూ పార్టీ ఇచ్చిన షోక్ నోటీసుపై బీజేపీ సీనియర్ నేత, హజారీబాగ్ ఎంపీ జయంత్ సిన్హా స్పందించారు. షోకాజ్ నోటీసు చూసి ఆశ్చర్యపోయానన్నారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో ఎందుకు ఓటు వేయలేదని, ఎన్నికల ప్రచారంలో ఎందుకు పాల్గొనలేదో వివరణ అడుగుతూ బీజేపీ జార్ఖండ్ ప్రధాన కార్యదర్శి ఆదిత్య సాహు షోకాజ్ నోటీసు జారీ చేశారన్నారు. వ్యక్తిగత కారణాత రీత్యా తాను విదేశాల్లో ఉండటంతో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు ఉపయోగించుకున్నట్లు ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు. షోకాజ్ నోటీసుపై రెండు పేజీల వివరణతో కూడిన లేఖను జయంత్ సిన్హా అందజేశారు. షోకాజ్ నోటీసు చూడగానే తాను షాకయ్యానని.. ఆ లేఖ మీడియాలో ప్రత్యక్షమవ్వడంతో మరింత ఆశ్చర్యానికి గురయ్యానని సిన్హా తెలిపారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేయబోనని తాను ఈ ఏడాది మార్చి2న ప్రకటించిన విషయాన్ని లేఖలో పొందుపర్చారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో మాట్లాడిన తర్వాత ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. హజారీబాగ్ అభ్యర్థిగా పార్టీ మనీష్ జైస్వాల్‌ను ప్రకటించిందని, మార్చి8న ఆయనకు తాను అభినందనలు తెలిపడం ద్వారా ఆయన అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపానన్నారు. తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని పార్టీ భావించి ఉంటే తనను సంప్రదించి ఉండేవారని.. జార్ఖండ్‌కు చెందిన పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే లేదా పార్టీ ముఖ్య నాయకులు ఎవరూ తనను సంప్రదించలేదని సిన్హా లఏఖలో తెలిపారు. పార్టీ బహిరంగ సభలు లేదా సంస్థాగత సమావేశాలకు తనను పిలవలేదన్నారు. లోక్‌సభ స్పీకర్‌కు సమాచారం ఇచ్చిన తర్వాత వ్యక్తిగత పనుల కారణంగా మే10వ తేదీన విదేశాలకు వెళ్లానని జయంత్ సిన్హా స్పష్టం చేశారు. పార్టీ తనను ఎలాంటి కార్యక్రమాలకు పిలవకపోవడంతో తన అవసరం లేదనిపించిందన్నారు. విదేశాలకు వెళ్లే ముందు తాను పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. తాను ఓటు వేయలేదని ఆరోపించడం సరికాదన్నారు. పార్టీలో తన బాధ్యతలను ఎంతో నిబద్ధతతో, నిజాయితీతో నిర్వర్తించానని.. అలాగే తన పనితీరుకు ఎన్నోసార్లు ప్రశంసలు లభించిన విషయాన్ని లేఖలో సిన్హా గుర్తుచేశారు. తనకు పార్టీ అందించిన షోకాజ్ నోటీసుపై మీడియాలో ప్రచారం కావడం నిరాశపర్చిందన్నారు. ఈ లేఖను బహిరంగ పర్చడం తన దృష్టిలో సరికాదన్నారు. ఇటువంటి వైఖరి అంకితభావంతో పనిచేసే పార్టీ కార్యకర్తలను నిరాశపరచడమే అవుతుందన్నారు. పార్టీ కోసం విధేయతతో పనిచేసే తనను కావాలని టార్గెట్ చేసినట్లు కనిపిస్తోందని సిన్హా తన వివరణలో పేర్కొన్నారు.

# పాతుకు పోయిన రిటైర్డ్ ఉద్యోగులు

వరంగల్, తెలంగాణ స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్లో రిటైర్డ్ ఉద్యోగుల పెత్తనం, సిఎస్ఆర్ నిధుల మళ్లింపు, ఇతర అభియోగాల నేపథ్యంలో స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్ పై మంత్రి సీతక్క జనవరి నెలలో సమీక్ష నిర్వహించి స్త్రీనిధిలో అవినీతి ఆరోపణలపై విచారణకు ఆదేశించారు. ప్రస్తుతం ఆ సమాఖ్యకు మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎ.జి.యం స్థాయి విశ్రాంత నాబార్డ్ అధికారి అయిన జి.విద్యాసాగర్ రెడ్డి గత 13 సంవత్సరాలుగా కొనసాగుతున్నారు. ఈయనతో పాటు ఉన్నత స్థాయిలో డి.జి.యం పోస్టుల్లో బి. విద్య సాగర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, వెంకట్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రాజరావ్, రవికుమార్, ఏర్రమల్ల.రమేష్ లాంటి అగ్రవర్ణ రిటైర్డ్ ఉద్యోగులు సంవత్సరాల తరబడి సంస్థలో పాతుకు పోయారని సమాచారం. రిటైర్డ్ ఉద్యోగులు ఏళ్లకు ఏళ్లు కొనసాగుతుండటం ద్వారా సంస్థలో వున్న సీనియర్ ఉద్యోగులకు ప్రమోషన్లు రాకపోవడటంతో పాటు వారి వేధింపుల వలన సుమారుగా 400 మంది ఉద్యోగులు రాజీనామా చేసి వెళ్లిపోవడం జరిగింది. ఇదే విషయమై పలుమార్లు పాత,కొత్త ప్రభుత్వానికి, మంత్రులకు, ముఖ్యమంత్రి ప్రజావాణిలో వరుసగా పిర్యాధులు వెళ్లిన నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. అంతే కాకుండా తమ హక్కుల గురించి ప్రశ్నించిన యస్సీ, ఎస్టీ బీసీ ఉద్యోగులను టార్గెట్ చేస్తూ వారిపై అక్రమ బదిలీలు, ప్రమోషన్ల నిరాకరణ, వారి ఫోన్లను ట్యాపింగ్ చేయడం, జీపీఎస్ ట్రాకింగ్ చేయడం, తప్పుడు ఫిర్యాదులు స్వీకరించి నిరాధార ఆరోపణలతో తప్పుడు వార్తలు వ్రాయించడం లాంటివి చేయడంతో వేధింపులు భరించలేక 6 గురు బాధిత ఉద్యోగులు జాతీయ రాష్ట్ర యస్సీ, ఎస్టీ, బిసి, మానవ హక్కుల కమిషన్ ,లేబర్ కమిషన్లను ఆశ్రయించడం జరిగింది. అంతే కాకుండా స్త్రీ నిధి బోర్డుకు అప్పీల్ చేసుకోగా బోర్డు సభ్యులు సానుకూలంగా స్పందిస్తూ స్త్రీనిధి కి చాలా సంవత్సరాల నుండి సేవా చేస్తున్నారు కాబట్టి తొలగించడం కాకుండా మైనర్ పెనాలిటిని విధించి విధుల్లోకి తీసుకోవాలనే తీర్మానం చేయాలని చెప్పగా స్త్రీ నిధి యం.డి విద్యాసాగర్ రెడ్డి అట్టి ప్రతిపాదనను ఒప్పుకోకుండ ప్రిన్సిపల్ సెక్రటరీ మీటింగ్ కు రాలేదనే సాకుతో ఆ నిర్ణయాన్ని అమలుచేయలేదు. తదుపరి సమావేశంలో 15 మంది డైరెక్టర్లు సానుకులంగా స్పందించినా ప్రిన్సిపల్ సెక్రెటరీ ఒప్పుకోలేదని అప్పీల్ రిజెక్ట్ చేయడం జరిగింది. ఈ విధంగా యస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగులను టార్గెట్ చేస్తున్నా విషయాన్ని మంత్రి సీతక్క దృష్టికి సంస్థ ఉద్యోగులు, ఎస్సీ ఎస్టీ, బిసి కుల సంఘాల బాధ్యులు తీసుకువెళ్ళారు. ఈ క్రమములో ప్రభుత్వం అన్ని శాఖలలో, బోర్డులు, కార్పొరేషన్లలో పాతుకు పోయిన విశ్రాంత అధికారుల వివరాలు సేకరించి తొలగించేందుకు రంగం సిద్ధం చేసిందని తెలిసింది, మంత్రిగారు స్పందిస్తూ స్త్రీ నిధిలోని రిటైర్డ్ ఉద్యోగుల తొలగింపు అనేది కూడా ప్రభుత్వం దృష్టిలో వుంది కానీ ఎలక్షన్ కోడ్ కారణంగా నిర్ణయం తీసుకోలేకపోతున్నాము, కోడ్ ముగిసిన వెంటనే చర్యలు వుంటాయని తెలియజేశారు. స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ జి.విద్యాసాగర్ రెడ్డి తొలగింపు అనివార్యం కావడంతో,

# 38శాతం ఐఐటీయన్లకు ఈ ఏడాది దొరకని కొలువులు!



న్యూఢిల్లీ: దేశంలోని 23 ఐఐటీలకు చెందిన దాదాపు 38 శాతం మందికి ఈ ఏడాది ఇంత వరకూ క్యాంపస్ ఇంటర్వ్యూల్లో కొలువులు దొరకలేదు. ఐఐటీ కాన్పూర్ పూర్వ విద్యార్థి ధీరజ్ సింగ్ దాఖలు చేసిన ఆర్టీఐ పిటిషన్‌తో ఈ విషయం వెలుగు చూసింది. సంఖ్యాపరంగా చెప్పాలంటే సుమారు 7వేల మంది ఐఐటీ విద్యార్థులకు ఈ ఏడాది ఉద్యోగాలు లభించలేదు. రెండేళ్ల క్రితం ఈ సంఖ్య 3400గా ఉండగా.. ఇప్పుడు దాదాపు రెట్టింపు అయిపోయింది. ఐఐటీ ఢిల్లీ క్యాంపస్‌లో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించిన ప్లేస్‌మెంట్ సెషన్ దాదాపు పూర్తి కావచ్చినా.. ఇంకా సవాళ్లు మిగిలే ఉన్నాయి. ఇక్కడ ఎంత ప్రయత్నించినా ఇంకా దాదాపు 400 మంది విద్యార్థులు ఇంకా ఉద్యోగాలు పొందలేదు. దీంతో ఏం చేయాలో పాలుపోని ఐఐటీ అధికారులు.. పూర్వ విద్యార్థుల సంఘాన్ని సంప్రదించి, వారికి కొలువులు ఇప్పించే బాధ్యత తీసుకోవాలని కోరారని ఆర్టీఐ సమాధానంతో వెల్లడైంది. ఎక్కడెక్కడో కాకుండా.. పూర్వ విద్యార్థులకు సంబంధించిన సంస్థల్లో వారికి ఉద్యోగం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో కనీసం రిఫరెన్స్, ఇంటర్న్‌షిప్ లభించే విధంగా జూనియర్‌లకు సహకరించాలని ఆ విజ్ఞప్తిలో పేర్కొన్నారు. ఐఐటీ బాంబే కూడా తన పూర్వ విద్యార్థులను సహకారం కోరింది. ప్రస్తుతం ఇక్కడ ప్లేస్‌మెంట్స్ కొనసాగుతున్నాయి. ఇంకా జూన్ చివరి వరకూ సమయం ఉన్నా.. ఇంకా దాదాపు పది శాతం మంది..

అంటే సుమారు 250 మంది ఇంకా దిక్కుతోచని స్థితిలోనే ఉన్నారు. ధీరజ్‌సింగ్ ప్రశ్నకు ఆర్టీఐ ఇచ్చిన సమాధానం ప్రకారం.. గత ఏడాది 329 మంది ఐఐటీ విద్యార్థులకు ఉద్యోగాలు దొరకనేలేదు. వారిలో 2022 బ్యాచ్‌కు చెందిన 171 మంది కూడా ఉన్నారు. దేశంలో ప్రఖ్యాత విద్యా సంస్థగా పేరున్న బిట్స్ పిలానీ సహా అనేక ఐఐటీలు కూడా తన విద్యార్థులకు కొలువల కోసం పూర్వ విద్యార్థుల సహకారంపై ఆధారపడాల్సి వచ్చింది. బోర్డులో ప్లేస్‌మెంట్స్ దాదాపు 20 శాతం నుంచి 30శాతం వరకూ తగ్గిపోయాయని బిట్స్ గ్రూప్ వైస్ చాన్సలర్ వీ రాంగోపాల్‌రావు తెలిపారు. ఏదైనా సంస్థ పూర్తిస్థాయిలో ప్లేస్‌మెంట్స్ ఇప్పించామని చెప్పుకొన్నప్పటికీ అవి స్థాయికి తగినవి కావని ఆయన అన్నారు. ప్లేస్‌మెంట్స్‌ను ఈ ఏడాది ప్రముఖంగా ముందుకు వచ్చిన చాట్ జీపీటీ, ఇతర లార్జ్ లాంగ్వేజ్ మాడల్స్ ప్రభావితం చేశాయని విద్యారంగ నిపుణుల అంటున్నారు. ఇద్దరు ఉద్యోగులు చేసే పని ఒక్కరే చేసే విధంగా సాంకేతిక తయారైన నేపథ్యంలో ఉద్యోగాల డిమాండ్ గణనీయంగా తగ్గుతున్నదని చెబుతున్నారు. ఈ ఏడాది పలు దేశాల్లో ఎన్నికలు ఉండటం వల్ల కూడా ఆయా దేశాల్లోని కంపెనీలు కొలువుల భర్తీ విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాయని అంటున్నారు.

# విశాఖ ఉక్కుపై అమీతుమీకి సిద్ధం కావాలి

విశాఖపట్టణం,దేశంలో ఎన్నికల ముగింపు వేళ కొత్తగా వచ్చే ప్రభుత్వం విశాఖ ఉక్కుతో పాటు, ఉక్కు పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలి. పరిశ్రమల ఏర్పాటుతోనే ఉపాధి, ఉద్యోగాలు దక్కుతాయి. అలాగే విశ్వాఖ ఉక్కును కాపాడుకునే ప్రయత్నాలు కొనసాగించాలి. ఈ విషయంలో కేంద్రంతో అమీతుమీకి కూడా సిద్దపడాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో దేశంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ముఖ్యం. అలాగే ఈ విషయంలో కొంత నష్టం లేదా కష్టం కలిగిన యువతకు ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగాలి. అంతేగానీ వీటి ఏర్పాటు సాధ్యం కాదనుకుంటే దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. సంకుచిత స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకు విరుద్దంగా అభివృద్ధి సాగాలి. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదు. అలాగే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలి. అక్కడ మరిన్ని ఉద్యోగాల కల్పన చేసి, ఉక్కు గనులను కేటాయించాలి. ఎందరో త్యాగ ఫలితంగా ఏర్పడ్డ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మడా దారుణం కాక మరోటికాదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదని ప్రకటించిన కేంద్రం తీరు నిరుద్యోగులను వంచించేలా ఉంది. అలాగే స్థానికంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలిస్తున్న తీరును అడ్డుకునేలా లేదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదంటూ సెయిల్ 2014 డిసెంబర్‌లో ఇచ్చిన నివేదికను 2018 జూన్ 13న సుప్రీం కోర్టుకు అఫిడవిట్ దాఖలు చేయడంలోనే కేంద్రప్రభుత్వ దగా స్పష్టమవుతోంది. ఈ అంశంపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్ఐఎన్ఎల్, ఎంఎంటిసి, మెకాన్ సంస్థల ప్రతినిధులతో ఒక టాస్క్‌ఫోర్స్‌ను 2016 అక్టోబర్‌లో నియమించారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థ నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. అయినా సుప్రీంకు సమర్పించిన అఫిడవిట్‌లో 2017 డిసెంబర్‌నాటి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం గురించి మాత్రమే పేర్కొనడం వాస్తవాన్ని కప్పిపుచ్చడానికే అన్నది గమనించాలి. ఇలాంటి విషయాల్లో నాలుగేళ్లుగా కాలయాపన చేసి చివరి సంవత్సరం చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాకా మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. సామాన్య ప్రజలనేగాక న్యాయ వ్యవస్థనూ మోడీ సర్కారు పక్కదారి పట్టించందనే అనుకోవాలి. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసించగానే కేంద



ప్రభుత్వం కొత్త నాటకానికి తెర లేపడమే. కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోంది. రైల్వే జోన్ ఏర్పాటుపైనా ఎన్‌డిఎ ప్రభుత్వం దోబూచులాడుతూనేవుంది. గిరిజన విశ్వవిద్యాలయ స్థాపనకు చేపట్టవలసిన చట్ట సవరణను ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేసింది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్లు మాత్రమే ఇచ్చి, తర్వాత నిలిపివేసింది. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చింది. ఇలా అనేక అంశాల్లో తెలుగు ప్రజలపట్ల మోడీ సర్కారు ద్వేషపూరితంగా వ్యవహరించి, విభ.న హామీలను తుంగలో తొక్కింది.

## ఎపిలో ఎన్‌డిఎ కూటమిదే అధికారం

భీమవరం,రాష్ట్రంలో ఇటీవల ఎన్నికలు పూర్తి కాగా, అందరూ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారని ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే పలు సర్వేలు అనేక రకాల రిపోర్టులను వెల్లడించాయి. కానీ ప్రజలు మాత్రం ఎవరికీ పట్టం కట్టారో తెలియాలంటే మాత్రం జూన్ 4 వరకు ఆగాల్సిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వచ్చేది మాత్రం తప్పకుండా టీడీపీ కూటమి అని నర్సాపురం ఎంపీ రఘు రామకృష్ణం రాజు ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మరికొన్ని రోజుల్లో రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అమరావతిలో తప్పకుండా ప్రమాణస్వీకారం చేస్తారని రఘురామ అభిప్రాయం వ్యక్తం చేశారు. టీడీపీ కూటమికి 125 సీట్లు తగ్గకుండా వస్తాయని రఘు రామకృష్ణంరాజు అన్నారు. అదే సమయంలో విశాఖపట్నంలో జగన్, కేఏ పాల్ పిచ్చి ఆసుపత్రిలో ప్రమాణ స్వీకారం చేస్తారని రాజు ఎద్దేవా చేశారు. మరోవైపు వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రిగ్గింగ్ ఆపడానికి వెళ్లారని సాక్షిలో రాయడం విడ్డూరంగా ఉందన్నారు. రిగ్గింగ్ ఆపడానికి వెళ్లిన ఆయన పారిపోవాల్సిన పని ఏముందని ఈ సందర్భంగా రఘురామ ప్రశ్నించారు. వారి పార్టీలో ఉన్నవారు ఎన్ని తప్పులు చేసినా కూడా వారికి మాత్రం కనిపించడం లేదని దుయ్యబట్టారు.

# ప్రధాని మోడీ ప్రచారాలపై ఇసీ మౌనం



అమరావతి, ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నప్పటికీ.. ఎన్నికల కమిషన్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సిపిఐ నేత నారాయణ ప్రశ్నించారు. మోదీకి అనుకూలంగా ఎన్నికల ప్రణాళికలను సిద్ధం చేశారని నారాయణ విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీపై సంచలన సీఐపీ నేత నారాయణ ఆరోపణలు చేశారు. పొలిటికల్ ప్రచారంపై ఎన్నికల కమిషన్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మోదీ.. బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని అన్నారు. గతంలో రాజాసింగ్ ఉత్తరప్రదేశ్ నుంచి బుల్డోజర్లు వస్తాయని అన్నారని.. ఇప్పుడు ప్రధాని మోదీ కూడా అలాంటి భాషనే మాట్లాడుతున్నారని విమర్శించారు నారాయణ. రాజ్యాంగాన్ని కూల్చడానికి బుల్డోజర్లతో నరేంద్ర మోడీ దాడి చేస్తున్నారంటూ తీవ్రపదజాలంతో విరుచుకుపడ్డారు. ఢిల్లీలో కేజీవ్రాల్‌ను చూసి మోదీ భయపడుతున్నారని.. అందుకే ఆయన్ను జైల్లో వేయించారని సీపీఐ నేత ఆరోపించారు. కక్షపూరితంగా, అప్రజాస్వామికంగా ప్రతిపక్ష నాయకులను టా÷-గ్గ్÷ట్ చేస్తున్నారని దుయ్యబట్టారు. భయంతోనే ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులను జైల్లో పెట్టిస్తున్నారని నారాయణ ఆరోపించారు. బీజేపీకి 400 సీట్లు వస్తాయని ప్రచారం చేస్తున్నారని.. ఆ పార్టీకి 400 సీట్లు ఎక్కడి నుంచి వస్తాయని నారాయణ ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ చేసిన తప్పిదాల వల్లే బీజేపీ బలపడుతుందన్నారు.

మోదీకి అనుకూలంగా ఉండే టీవీలోనే ఈసారి బీజేపీ 320 స్థానాలకు పైగా గెలుస్తారని చెబుతున్నారన్నారు. మోదీ ప్రభుత్వం పోవాలని దేశ వ్యాప్తంగా ప్రజల బలంగా కోరుకుంటు న్నట్లు నారాయణ చెప్పారు. దేశంలో అవినీతి లేదని ప్రధాని మోదీ చెబుతున్నారని.. కానీ, అన్నింట్లో అవినీతి రాజ్యమేలుతోందని నారాయణ ఆరోపించారు. గుజరాత్‌లో నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అదానీ ఒక గంజాయి స్మగ్లర్ అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు నారాయణ. అదాని లాంటి వాళ్లకు కృత్రిమ లాభాలు సృష్టిస్తున్నారని అన్నారు. నేర సామ్రాజ్యానికి ప్రధాని మోదీ వెన్నుదన్నుగా ఉన్నారంటూ నారాయణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సందర్భంగా ఉన్నతాధికారులను మార్చారు గానీ.. కిందిస్థాయిలో మొత్తం వైసీపీ సామ్రాజ్యమే ఉందని సీపీఐ నాయకుడు నారాయణ వ్యాఖ్యానించారు. ఎన్నికల తరువాత గొడవలు జరుగుతుంటే.. ముఖ్య నాయకులు విదేశాలకు వెళ్లిపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. వీరి ప్రవర్తన పూర్తిగా బాధ్యతారహితంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలు అన్నీ తారుమారుగా ఉంటాయని.. ముఖ్యమంత్రి ఎవరు కావాలనేది మోడీ డిసైడ్ చేస్తారని అన్నారు.

# పూర్వాంచల్‌పై పట్టు ఎవరిది?

లక్నో, దేశంలోనే ఎక్కువ లోక్‌సభ నియోజకవర్గాలు ఉన్న ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల సమరం దాదాపుగా తుది అంకానికి చేరింది. ఇప్పటికే ఐదు విడతల్లో 53 స్థానాలకు పోలింగ్ ముగియగా మరో 27 స్థానాలకు ఆరు, ఏడో దశల్లో పోలింగ్ జరగాల్సి ఉంది. మే 25 నాడు ఆరో దశలో 14 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. పూర్వాంచల్ ప్రాంతంలోని సుల్తాన్‌పూర్, ప్రతాప్‌గఢ్, ఫూల్‌పూర్, అలహాబాద్, అంబేద్కర్ నగర్, శ్రావస్తి, దొమరియాగంజ్, బస్తీ, సంత్ కబీర్ నగర్, లాల్‌గంజ్, అజాంగఢ్, జాన్‌షపూర్‌లో ఎన్నికలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని ఇతర ప్రాంతాలతో తాజా పూర్వాంచల్‌లో భిన్నమైన రాజకీయ పరిస్థితులు, కుల సమీకరణలు ఉంటాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

### ఎస్పీలో ఉత్సాహం నింపిన అసెంబ్లీ ఎన్నికలు

2022 అసెంబ్లీ ఎన్నికల్లో పూర్వాంచల్‌లో సమాజ్‌వాదీ పార్టీ మంచి ఫలితాలను సాధించింది. ఆరో దశలో జరుగుతున్న 14 లోక్‌సభ స్థానాల పరిధిలో 70 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. వీటిలో ఎస్పీ ఏకంగా 34 స్థానాలను గెలుచుకొని బీజేపీకి బలమైన పోటీ ఇచ్చింది. ముఖ్యంగా అంబేద్కర్‌నగర్, లాల్‌గంజ్, ఆజంగఢ్ లోక్‌సభ నియోజకవర్గాల్లోని అన్ని అసెంబ్లీ స్థానాలను సమాజ్‌వాదీ గెలుచుకొని క్లీన్‌స్వీప్ చేసింది. అసెంబ్లీ ఫలితాలు ఇచ్చిన ఉత్సాహంతో ఈసారి పూర్వాంచల్‌లోని మెజారిటీ లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకోవాలని ఎస్పీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా, ఆజంగఢ్ నియోజకవర్గాన్ని ఎస్పీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. 2019లో ఈ నియోజకవర్గం నుంచి అఖిలేశ్ భారీ మెజారిటీతో గెలుపొందారు. అయితే, 2022 ఉపఎన్నికలో మాత్రం ఎస్పీ అభ్యర్థిని బీజేపీ ఇక్కడ స్వల్ప మెజారిటీతో ఓడించింది. దీంతో మరోసారి తమ కంచుకోటను గెలుచుకోవాలని ఎస్పీ కంకణం కట్టుకుంది. సమాజ్‌వాదీ పార్టీకి సంప్రదాయ ఓటుబ్యాంకుగా ఉన్న యాదవ, ముస్లిం ఓట్లను పదిలపరుచుకొని దళిత, ఓబీసీ ఓట్లను ఆకర్షిస్తే ఇక్కడ గెలుపు సులభమే అని ఆ పార్టీ లెక్కలు వేసుకుంటున్నది.

### బీజేపీకి గడ్డు పరిస్థితులే

2019 లోక్‌సభ ఎన్నికల్లో పూర్వాంచల్‌లో బీజేపీకి ఆశించిన ఫలితాలు దక్కలేదు. ఎస్పీ %-% బీఎస్పీ కూటమి ఇక్కడ బీజేపీకి గట్టి పోటీ ఇచ్చాయి. ఆ ఎన్నికల్లో



యూపీ మొత్తంలో బీజేపీ కేవలం 16 స్థానాల్లోనే ఓడిపోగా, వీటిలో ఐదు స్థానాలు ఇప్పుడు ఆరో విడతలో పోలింగ్ జరుగుతున్న 14 స్థానాల్లోనివే. ఈ 14 నియోజకవర్గాల్లో బీజేపీ తొమ్మిది, బీఎస్పీ మూడు, ఎస్పీ ఒకటి గెలుచుకున్నాయి. మచ్చిలీషహర్ కేవలం 181 ఓట్లతో బీజేపీ గెలుచుకుంది. ఈసారి పూర్వాంచల్‌లో సత్తా చాటాలని బీజేపీ కోరుకుంటున్నది. ముఖ్యంగా ఇక్కడ గెలుపోటములను నిర్ణయించే ఓబీసీ ఓట్లపై బీజేపీ ఆశలు పెట్టుకుంది. స్వామి ప్రసాద్ మౌర్య, అప్నాదళ్(ఎస్) అధినేత అనుప్రియా పటేల్ వంటి ఓబీసీ నేతల ద్వారా ఆ వర్గాల ఓట్లను ఆకర్షించేందుకు బీజేపీ ప్రయత్నించింది.

### బీఎస్పీ ఆశలన్నీ ఇక్కడే

గత లోక్‌సభ ఎన్నికల్లో పూర్వాంచల్‌లో బీఎస్పీ కొంత మెరుగైన ఫలితాలు సాధించింది. ఆరో దశలో జరుగుతున్న 14 స్థానాల్లో బీఎస్పీ 10 స్థానాల్లో పోటీ చేసి 3 స్థానాలను గెలుచుకుంది. మరో రెండు స్థానాలను స్వల్ప తేడాతో కోల్పోయింది. బీఎస్పీకి ఇక్కడ బలమైన ఓటుబ్యాంకు ఉంది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ కూడా పూర్వాంచల్‌పై చాలా ఆశలు పెట్టుకుంది. ముఖ్యంగా, దొమరియాగంజ్‌లో ఖ్వాజా షంషుద్దీన్, జాన్‌పూర్‌లో శ్రీకళారెడ్డి బీఎస్పీ తరపున బీజేపీకి గట్టి పోటీ ఇస్తున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఎస్పీ %-% బీఎస్పీ పొత్తు వల్ల ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలలేదు. ఓబీసీ ఓట్లను కూడా ఈ కూటమి బాగా ఆకర్షించింది. ఈసారి బీఎస్పీ విడిగా పోటీ చేస్తుండగా, కాంగ్రెస్‌తో కలిసి ఎస్పీ బరిలో ఉంది. అయితే ఇక్కడ నెలకొన్న త్రిముఖ పోటీ తమకే మేలు చేస్తుందని బీజేపీ కోరుతోంది.

# ఆర్థిక విధానాల్లో పారదర్శకత రావాలి



న్యూఢిల్లీ, భారతదేశానిది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. ఇందుకు అనుగుణంగా మన ఆర్థిక విధానాలు రూపొందించుకోవాలి. ప్రజలను దొంగల్లాగా చూసే విధానాలు పోవాలి. పనిగట్టుకుని వారి ఇంట్లో తొంగిచూసి, వారు రూపాయి సంపాదించుకున్న కన్నేసి పట్టుకుపోయే విధానం మారాలి. వారు రూపాయి దాచుకున్నా అనుమానించే అడ్డమైన చర్యలు సరికాదు. నిజానికి ప్రజలు కడుపు కాల్చుకుని పొదుపు చేస్తుంటారు. రేపటి అసవరాలకు గాను పొదుపును అలవాటుగా మార్చుకున్నారు. ఇలా కూడబెట్టినదంతా సంపాదనకింద చూపాలంటే ఎలా సాధ్యమన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. ప్రధానంగా బ్యాంకులను ప్రజలకు చేరువ చేయాలి. డబ్బులను ధైర్యంగా బ్యాంకుల్లో వేయగలగాలి. ఇబ్బడిముబ్బడిగా బ్యాంకులు వేస్తున్న వడ్డింపులు దారుణంగగా ఉన్నాయి. టిడిఎస్ విధానంలోనూ మార్పులు రావాలి. ఆర్థిక రంగ సంస్కరణలపై ఆలోచన చేయాలి. బ్యాంకుల్లో వేసిన ప్రతిపైసాకు లెక్క చెప్పడం సాధ్యం కాదు. ఇకపోతే పైసాపైసా పొదుపు చేసుకుని బీమా కట్టినా దానిపైనా జిఎస్టీ వడ్డింపులు దారుణం కాక మరోటి కాదు. ఆరోగ్య బీమాపై జిఎస్టీ ఎంతవరకు సమంజసమో ఆలోచన చేయాలి. అతిగా డబ్బులు పోగయితే దానిగురించి అడగవచ్చు. ఆదాయం చూపమని కోరవచ్చు. కానీ 50 వేలకే లెక్కలు అడగడం వల్ల ప్రజలు బ్యాంకుల వైపు పోవడం లేదు. దాచుకోవాల్సిన డబ్బు విషయంలో ఓ విధానం అంటూ ఉండాలి. అది అక్రమమా సక్రమమా అన్నది గుర్తించకుండా డబ్బు కనిపిస్తే దానిపై పన్ను వేయడం, ఐటి దాడులు చేయడం వల్ల డబ్బులు దాచుకునేందుకు విదేశాలపై ఆధారపడుతున్నారు. నిజానికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే రాజకీయ పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. నల్లధనం రూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకుని ఓటర్లను కొనుగోలు చేయడానికి వాడుతున్నాయి. ఎన్నికలు అయ్యాక తగిన మెజారిటీ సమకూరని సందర్భాలలో ఎమ్మెల్యేలు లేదా ఎంపీల బేరసారాల కోసం ఈ నల్లధనాన్నే వాడుతున్నారు. వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలలో అత్యధిక భాగం నల్లడబ్బు రూపంలోనే ఉంటోంది. ఈ పరిస్థితిని నివారించకుండా ఎన్ని సంస్కరణలు చేసినా ఫలితం ఉండదు. ప్రజలకు అందని నగదు రాజకీయ పార్టీలకు మాత్రం లభిస్తోంది. ఎన్నికల్లో ఆయా పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వైనం చూస్తున్నాం. అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. ఎన్నికలలో డబ్బు అవసరం లేకుండా సంస్కరణలు తీసుకుని రాకుండా ఎన్ని చర్యలు తీసుకున్నా లాభం లేదు. రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యం అధికారమే కనుక, ఆ అధికారం కోసం ఎంతకైనా తెగబడ తాయని ఈ 75 ఏళ్లలో నిరూపితం అయ్యింది. ఆ క్రమంలోనే ఖర్చు వందలు, వేల కోట్ల రూపాయలకు చేరిపోయింది. దేశంలో ఇప్పటికీ సరైన ప్రాజరోగ్య వ్యవస్థ లేదు. వ్యవసాయరంగం కుంగి కృషించిపోతోంది. రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఆహార ధాన్యాలకు మద్దతు ధరలు అందడం లేదు. విద్య మిధ్యగా మారింది. ఉద్యోగాల కల్పన అంతంత మాత్రంగానే ఉంది. ఈ అసమానతల తొలగింపునకు రాజకీయ సంకల్పం బలంగా ఉండాలి. పారదర్శక విధానాలు ఉంటేనే ప్రజలు కూడా పారదర్శకంగా ఉంటారు. ఇకపోతే ఎంపిల దుబారాను అరికట్టాలి. ప్రజాప్రతినిధులకు ఇచ్చేపెన్షన్లు తీసేయాలి. వారి జీతభత్యాల్లో కోతలు పెట్టాలి. ఇది దుబారాను అరికట్టడం కాగాలదు. అలాగే రాజ్యసభ ఎంపీల కోసం గత రెండేండ్లలో రూ.200 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. ఎంపీల ప్రయాణ ఖర్చే రూ.63 కోట్లని ఆర్టీఐ ద్వారా వెల్లడైంది. కరోనా వైరస్ విజృంభించిన 2021-22లో రాజ్యసభ సభ్యుల కోసం ప్రభుత్వం వెచ్చించిన మొత్తం రూ.97 కోట్లు. ఇందులో దేశీయ ప్రయాణాల కోసం రూ.28.5 కోట్లు, అంతర్జాతీయ ప్రయాణాల కోసం రూ.1.28 కోట్లు ఖర్చయింది. అదేవిధంగా ఎంపీల జీతాలు రూ.57.6 కోట్లు, మెడికల్ బిల్లులు రూ.17 లక్షలు, ఆఫీసు ఖర్చులు రూ.7.5 కోట్లని పేర్కొన్నారు. ఎంపీల సమాచార సాంకేతిక సహాయం కోసం రూ.1.2 కోట్లు ఖర్చు చేశారు. 2021-23లో మొత్తం రూ.100 కోట్లు ఖర్చు చేసినట్లు సెక్రటేరియెట్ తెలిపింది. రాజ్యసభ ఎంపీల ఖర్చు వివరాలు కోరుతూ మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి గతేడాది దాఖలు చేసిన ఆర్టీఐ దరఖాస్తుకు అధికారులు జవాబిచ్చారు.

# ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

మహబూబాబాద్,ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మేధావులు, గ్రాడ్యుయేట్లు మల్లన్నకు అత్యధిక మెజార్టీ ఇవ్వాలని అన్నారు. మల్లన్నను సోనియా, ఖర్గే ఎంపిక చేశారని.. తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మంత్రి మాట్లాడారు. పోరాటం చేసే సత్తా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఉందని నిరూపిద్దాం. అభ్యర్థి ఎవరైనా సరే పార్టీ ఆదేశాలను అమలు చేసే కార్యకర్తలు, నాయకులు ఉండటం కాంగ్రెస్ పార్టీ అదృష్టం. అధికార పార్టీ బెదిరింపులకు, కేసులకు భయపడకుండా ఒంటరి పోరాటం చేసిన వ్యక్తి మల్లన్న. మూడు జిల్లాల్లో ఉన్న ఎంఎల్ఏ లు మెజారిటీ ఇస్తాం అంటున్నారు.. మన డోర్నకల్ నియోజకవర్గం ఎక్కువ ఇవ్వాలన్నారు. మీరిచ్చిన మనో ధైర్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం మా వంతు కృషి చేస్తాం అని మంత్రి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు మా రైతుల మనో ధైర్యం దెబ్బతీసే విధంగా మాట్లతున్నారని మంత్రి నాగేశ్వరరావు అన్నారు. అయినా సరే మొలకలు వచ్చిన ధాన్యం కొనుగోలు



చేయాలని అధికారులను ఆదేశించాం. గతంలో 45 రోజుల్లో రైతులకు డబ్బులేశారు. మేము 4 రోజుల్లో వేస్తున్నాం. సన్న వడ్లకు బోనస్ ఇచ్చాం. దొడ్డ వడ్ల కు కూడా బోనస్ ఇస్తామని తెలియచేస్తున్న. మల్లన్నకు మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. మీరు ఎప్పటి లాగే గత ప్రభుత్వంను నిలదీసిట్లే తప్పు చేసిన ప్రభుత్వాన్ని నిలదీయాలని మల్లన్నను మంత్రి తుమ్మల కోరారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రామచందర్ నాయక్, ఎమ్మెల్సి అభ్యర్థి తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com